


నేటి దినపత్రిక

# సూర్య


www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

సోమవారం 14 ఏప్రిల్ 2025 13 పేజీలు


# గొలుసు "కట్టు కథ"



- జిల్లాలో పుట్టుకొచ్చిన మరో గొలుసు వ్యాపారం
- ఎలాక్ట్రికల్ బైకు పేరుతో వ్యాపారం, 13,000 ఈవీ మోటర్ సైకిల్
- తక్కువ ధరకే వాహనాలు వస్తున్నాయని ఆసక్తి చూపుతున్న ప్రజలు





సూర్య కోరుట్ల ప్రతినిధి

బైకు కొనాలనేది చాలామంది కల,మరీ తక్కువ ధరకే బైకు వస్తుందంటే ఊరుకుంటరా? అప్పు తెచ్చైన కొనుగోలు చేస్తారు,అలాంటి పరిస్థితి జరుగుతుంది జగిత్యాల జిల్లాలో,మోసానికి కాదేది అనర్హం అన్నట్టు ఇప్పుడు కొత్తగా ఎలక్ట్రీకల్ బైకు మోసాల వంతైంది.మార్కెట్ లో రోజుకో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ఎలక్ట్రీకల్ బైకును అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు...

2లో

## మోదీ బియ్యం వద్దని లేఖ రాసే దమ్ముందా ?

- ఇన్నాళ్లు మంచి బియ్యం ఇయ్యకుండా ప్రజలను మోసం చేసింది మీరు కాదా?
- కిలోకు రూ.37లు ఇస్తున్న మోదీ గొప్పా? రూ.10 మాత్రమే ఇస్తున్న రేవంత్ రెడ్డి గొప్పా?
- గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పైసలన్నీ కేంద్రానివే...
- మోదీ పాలనను మరవొద్దు... బీజేపీ విడవొద్దు
- 'గావ్ చలో' కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్

2లో



## కొండగట్టుకు తరలివచ్చిన కాషాయ దండు

2లో

- విరమణకు పోటెత్తిన దీక్ష పరులు

సూర్య మల్యాల



## వ్యక్తి దారుణ హత్య

సూర్య, వేములవాడ

వేములవాడ పట్టణంలోని మహాలింగేశ్వర ఫంక్షన్‌హాల్ వద్ద ఆదివారం రాత్రి నాగయ్యపల్లి గ్రామానికి చెందిన చెట్టిపల్లి పరశురాం (39) దారుణ హత్యకు గురయ్యాడు. దుండగులు మద్యం మత్తులో గొడ్డలితో అత్యంత కిరాతకంగా నరికి చంపారు. మృతుడు పర్శరాం గత కొంతకాలంగా డ్రైవర్‌గా పనిచేస్తున్నట్లు సమాచారం. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నారు. హత్యకు గల కారణాలు తెలియాల్సివుంది.

## మాతా శిశు ఆసుపత్రిలో దారుణం

- గర్భిణీకి నార్మల్ డెలివరీ చేస్తుండగా కట్ అయిన ప్రైవేటు బాగాలు
- భవిష్యత్తులో ఇబ్బందులు ఉండవచ్చు అంటున్న వైద్యులు
- న్యాయం చేయాలంటున్న బాధిత కుటుంబ సభ్యులు

2లో

సూర్య జగిత్యాల ప్రతినిధి



# గొలుసు "కట్టు కథ"



**సూర్య కోరుట్ల ప్రతినిధి**

**- 13 వేలకే విద్యుత్ వాహనం...**

వ్యాపారం సాగాలంటే పెద్ద కంపెనీ లు ఆఫర్ లు ఇస్తాయి,వాటిని బహిరంగ మార్కెట్ లో ఉంచుతాయి,కానీ కొత్తగా వచ్చిన ఎలక్ట్రికల్ బైకులను గొలుసుకట్టు(చైన్ సిస్టం)లా మార్చి వ్యాపారం చేస్తున్నారు.ఓ వ్యక్తి మొదటగా పదమూడువేలు చెల్లించాలి, ఆ వ్యక్తి ఏ,బీ గా ఎంచుకొని ఇద్దరిని ఆ కంపెనీ లో బైకు కొనుగోలు చేసెందుకు జాయిన్ చేయించాలి ,అలా ఏ కోటగిరి లో నలుగురు,బీ కోటగిరి లో నలుగురు ఆ కంపెనీ లో జాయిన్ అయితే సదురు వ్యక్తి కి కేవలం 13 వేలకే ఈవీ బైకు వస్తుంది,ఇలా చైన్ సిస్టం ద్వారా కోరుట్ల,మెట్ పల్లి, రాయికల్, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం, జగిత్యాలతో పాటు చాలా మండలాల్లో ఈవీ బైకు గొలుసు కట్టులో చేరుతున్నారు.

**- ఢిల్లీ నుండి గల్లీ ...పేరు ఊరులేదు..**

పెట్రోల్ వాహనాలతో ఖర్చు ఎక్కువ అవుతుందన్న ఉద్దేశ్యంతో ప్రజలు ఈవీ (ఎలక్ట్రికల్) వాహనం వైపు మొగ్గు చూపుతున్నారు,విద్యుత్ ద్వారా చార్జింగ్ పెట్టుకుంటే మంచి మైలెజీ వస్తుందని,మార్కెట్ లో ఉన్న ఈవీ బైకు లు తీసుకుంటున్నారు.దీనిని ఆసరాగా చేసుకున్న కొందరు పెద్ద మొత్తంలో ఈవీ బైకులను ఢిల్లీ మార్కెట్ నుండి తీసుకువచ్చి గొలుసుకట్టు ద్వారా వ్యాపారం చేస్తున్నారన్న వాదనలు వినిపిస్తున్నాయి.

**- కొత్త కొత్త కంపెనీలతో మ్యాజిక్కుస్కీంల పేరుతో స్కాం**

ఎలక్ట్రికల్ బైకుల్లో పేరు కలిగిన బైకులు తమ కంపెనీ పై ఉన్న బ్రాండ్ తో వాటి వినియోగం, ధర నిర్ణయించి విక్రయిస్తున్నారు,కానీ అసెంబ్లీడ్ వస్తువులతో చేసె బైకులకు ఎలాంటి కంపెనీ ఉండదూ,వెరసీ నాసిరకమైన వస్తువులు వినియోగిస్తారు,దానివల్ల ఈ మద్య చార్జింగ్ పెట్టినప్పుడు ఈవీ బైకులు పేలిపోవటం చూస్తున్నాం,బ్యాటరీ,వాహనంలోని కీలకమైన వస్తువులు తక్కువ ధరకు తీసుకువచ్చి విక్రయిస్తున్నారు.ఒక్కో ఏరియాలో ఒక్కో కంపెనీ స్టిక్కర్లతో బైకులు దర్శనమిస్తున్నాయి.బ్రాండ్ కంపెనీ బైకుల్లా నమ్మబలికి ఆ స్కీంలో చేర్చుకుంటున్నారు.ఒక్కసారి స్కీంలో చేరితే పదమూడువేలు కట్టాలి,మరో ఎనిమిదిమంది చేర్పించాలి,కొంతమంది అలా చేర్పించినప్పుడు బైకులు వచ్చినవాళ్లను చూసి తమకు కూడా బైకు వస్తుందని నమ్మిన చాలామంది పెట్టుబడులు పెట్టారు,కానీ అది కాస్తా రివర్స్ కావటంతో అసలుకే మోసం జరిగిందని వాపోతున్నారు.

**- నో రూల్స్....నో రెస్పాన్స్**

ఇలాంటి కంపెనీల ద్వారా జిల్లాలో చాలామందిని చేర్చుకొని తర్వాత మోహం చాటేసినట్టు తెలుస్తుంది,జగిత్యాల, కోరుట్ల,మండలాల్లో యదేచ్చగా విక్రయిస్తున్నారు,ఈ చైన్ సిస్టం లో ఇరుక్కున్నవాళ్లు మోసపోతే ఎవరిని సంప్రదించాలో తెలియక ప్రజలు వాపోతు న్నారు.సదురు కంపెనీ పేరు ను అన్లైన్ లో చూస్తే ఎలాంటి వివరాలు చూపించకపోవటం విశేషం, జిల్లా వ్యాప్తంగా ఎలక్ట్రిక్ బైకులకోసం గొలుసుకట్టులో బలైనవాళ్లు వందల్లో ఉన్నరంటే ఆశ్చర్యం వేయకమనదు. ఎలక్ట్రికల్ వాహనం కొనుగోలు చేసినప్పుడు ఎలాంటి పత్రాలు ఇవ్వకపోవడం అలాగే వాహనాలకు సంబం ధించిన వివరాలు కూడా అందించక పోవడం దీనికి ప్రభుత్వం ఎలాంటి ఆంక్షలు విధించకపో వడం వల్ల సైకిళ్ల మాదిరిగా కిరాణా షాపుల ముందు, హెూటళ్ల ముందు, ఇలా వారికి ఉన్న వ్యాపారాలకు సంబంధించిన వాటిల్లో ఈ బైకులు విక్రయిస్తున్నారు, అలా విక్రయించడంలో ఎలాంటి తప్పు లేకపోయినప్పటికీ గొలుసు సిస్టం ద్వారా ప్రజల వద్ద నుండి డబ్బులు తీసుకుని 13 వేలకే మీకు 85 వేల బైకు వస్తుందని నమ్మబలికి నట్టేట ముంచి వెళ్లిన వాళ్ళు ఎందరో ఉన్నారు, ఇలాంటి వారిపై ప్రభుత్వం అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# మోదీ బియ్యం వద్దని లేఖ రాసే దమ్ముందా?

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రేషన్ షాపుల ద్వారా పేదలకు బియ్యం మేమే ఇస్తున్నామని కాంగ్రెస్ నేతలు చెప్పడం విడ్డూర మని...మోదీ బియ్యం వద్దని లేఖ రాసే దమ్ము ందా? అని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.బీజేపీ చేపట్టిన 'గావ్ చలో' కార్యక్రమంలో భాగంగా కేంద్ర మంత్రి ఆదివారం కరీంనగర్ రూరల్ మండలంలోని జూబ్లినగర్ లో పర్యటించారు. ఊరంతా తిరిగి కేంద్ర సంక్షేమ పథకాలను వివరించారు. స్థానికులతో సమావేశమై కేంద్ర పథకాల అమలు, గ్రామ సమస్యలపై ఆరా తీశారు. గ్రామంలోని 84వ బూత్ లో స్థానికులను ఉద్దేశించి మాట్లాడారు. పచ్చదనాన్ని కాపాడాలంటూ మొక్కలు నాటారు. అంతకుముందు కేంద్ర సంక్షేమ పథకాల లబ్దిదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ నేను అడుగుతున్నా...మీరు పేదలకు ఇచ్చే బియ్యం విషయంలో కిలోకు రూ.10లు మాత్రమే ఖర్చు చేస్తున్నారు. కానీ మోదీ ప్రభుత్వం కిలోకు రూ.37లు ఖర్చు చేస్తోంది. ఇందులో ఎవరు గొప్ప?"అని ప్రశ్నించారు. నరేంద్ర మోదీ ఇస్తున్న పైసలతో ఇంతకాలం మంచి బియ్యం ఇవ్వ కుండా ప్రజలను ఇబ్బంది పెట్టిన రాష్ట్ర ప్రభు త్వం ఇప్పుడు సన్న బియ్యం ఇస్తూ... మొత్తం ఖర్చంతా మాదేనని కాంగ్రెస్ చెప్పడం ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు. "మీరు చెబుతున్నదే నిజమైతే రేషన్ బియ్యం కోసం కేంద్రం ఇస్తున్న పైసలు మాకు అక్కర్లేదు. మేమే కిలోకు రూ.50లు ఖర్చు పెట్టి పేదలకు సన్నబియ్యం అందిస్తామని కేంద్రానికి లేఖ రాసే దమ్ముందా?"అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు. "మేం అడుగుతున్నదేంది? రేషన్ షాపులవద్ద ప్రధాని ఫోటో పెట్టాలని కోరుతున్నాం. పేదలకు అందిస్తున్న బియ్యంలో కేంద్రం వాటా ఉందని చెప్పమంటున్నాం. ఇదేమైనా తప్పా?"అని ప్రశ్నించారు. ప్రధాని నరేంద్రమోదీ ఆధ్వర్యం లోని కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది .నరేంద్రమోదీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా పేదలకు 4 కోట్ల ఇండ్లను నిర్మించింది. మరో 3 కోట్ల ఇండ్లను నిర్మించేందుకు సిద్ధమైంది. కానీ తెలంగా ణలో మాత్రం ఇక్కడి పాలకులు 11 ఏళ్లుగా పేదలకు ఇండ్లను ఇవ్వకుండా వాళ్లకు గూడు లేకుండా చేస్తున్నారు. గతంలో కేంద్రం ఇండ్లను మంజూరు చేసినా కేసీఆర్ ప్రభుత్వం ఒక్క ఇల్లు కట్టలే. ఇప్పుడున్న ప్రభుత్వం ఏడాదిన్నరగా పేదలకు ఒక్క ఇల్లు కూడా కట్టివ్వకుండా పేదలకు గూడు లేకుండా చేస్తోంది. కేసీఆర్ పాలనలో కేంద్రం 2.4 లక్షల ఇండ్లను మంజూరు చేస్తే ఒక్క ఇల్లు కట్టలే. అవి పూర్తి చేస్తే మరో 5 లక్షల ఇండ్లను మంజూరు చేయిస్తామని మొత్తుకున్నా పట్టించుకోలే. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఏడాదిన్నరగా ఒక్క ఇల్లు కూడా కట్టకుండా పేదలకు అన్యాయం చేస్తోంది అని అన్నారు.ఆరోగ్యశ్రీ కార్డుతో తెలంగాణలోని ఆసుపత్రుల్లో మాత్రమే ఉచితంగా చికిత్స చేసుకోవచ్చు. కానీ ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించకపోవడంతో ఆ చికిత్సలు కూడా చేయ డానికి ప్రైవేట్ ఆసుపత్రులు ముందుకు రావడం లేదు... కానీ మోదీ ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ కార్డులిచ్చింది. ఈ కార్డు చూపిస్తే దేశంలో ఏ ఆసుపత్రిలోనైనా రూ.5 లక్షల దాకా ఉచితంగా ట్రీట్ మెంట్ చేసుకోవచ్చు. కానీ ఈ పథకాన్ని పూర్తిగా అమలు చేయకుండా పేదలకు వైద్యం అందకుండా చేస్తున్నారనీ అన్నారు. పాలనలో రేవంత్ రెడ్డి సర్కార్ కేసీఆర్ పాలనను మించిపోతోంది. ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదు. 6 గ్యారంటీల ఊసే లేదు. మహిళలకు రూ.2500లు, తులం బంగారం, స్కూటీ ఇస్తానని మాట తప్పారు. రైతులకు, నిరుద్యోగులు, ఉద్యోగులు, విద్యార్థులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయడం లేదు. ఇదేందని అడిగితే అప్పులైనయ్... ఎవరూ నమ్మడం లేదని బుకాయిస్తున్నడు. అప్పులైన సంగతి ఎన్నికలకు ముందు తెలియదా? తెలిసి కూడా హామీలిచ్చి ప్రజలను మోసం చేశారు.గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి అంతా కేంద్ర నిధులతోనే జరుగుతోంది. స్మశాన వాటికలు, రైతు భరోసా కేంద్రాలు, వీధి దీపాలు సహా చివరకు మొక్కలు నాటేందుకు అయ్యే పైసలన్నీ కూడా మోదీ ప్రభుత్వమే ఇస్తోంది. కాబట్టి దయచేసి మోదీని మరువొద్దు అని అన్నారు.బీజేపీ జిల్లా అధ్యక్షుల గంగాడి క్రిష్ణారెడ్డి, స్థానిక బీజేపీ నేతలు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# అంబేడ్కర్ జయంతి విజయవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్**



**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ఏప్రిల్ 14న జిల్లా కేంద్రంలో నిర్వహించు డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ జయంతి వేడుకలలో ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 9 గంటలకు ఆర్డిఓ ఆఫీస్ వద్ద అంబేడ్కర్ చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ జయంతి వేడుకలు జరుగుతాయన్నారు. ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, వివిధ సంఘాల నాయకులు, ప్రతినిధులు, ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయంతి వేడుకలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు.



# కొండగట్టుకు తరలివచ్చిన కాషాయ దండు

**- విరమణకు పోటెత్తిన దీక్ష పరులు**


**- మొక్కలు చెల్లించుకున్న హనుమాన్ భక్తులు**

**సూర్య మల్యాల**

ముత్యంపేట కొండగట్టు లో ఈ నెల 11న ప్రారంభమైన చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలు ఆదివారం వరకు కొనసాగాయి.. ఉత్సవాలలో మూడో రోజు చివరి రోజు కావడంతో హనుమాన్ మాల ధరించిన స్వాములు భక్తులు అన్ని దారుల నుండి లక్షలాది దీక్ష పరులు తరలివచ్చారు దీక్షపరులు భక్తులు కాలినడకన యాత్ర కొనసాగించి కొండగట్టు పైన చేరుకోని స్నానాలగుండంలో స్నానమాచరించి మాల విరమణ చేసుకొని అనంతరం దర్శనం చేసుకున్నారు. తెలుగు రెండు రాష్ట్రాల నుండే కాకుండా మహారాష్ట్ర చత్తీస్గడ్ తోపాటు పలు రాష్ట్రాల నుండి స్వాములు భక్తులు వేలాదిమంది వాహనాల ద్వారా కొండగట్టుకు చేరుకున్నారు. ఆంజనేయ స్వామికి మొక్కులు చెల్లించుకుని మాలవిరమణ పూర్తి చేశారు. చివరి రోజు కావడంతో భక్తులు స్వాములు క్యూ పద్ధతిలో గంటల కొద్ది సమయం పట్టడంతో వేచి ఉండక తప్పలేదు.. పోలీసులు మూడు రోజులపాటు కొండగట్టులో విధులు నిర్వహించారు. దర్శనానికి వచ్చే భక్తులు స్వాముల కోసం కరీంనగర్ జగిత్యాల పట్టణాలకు చెందిన పలు సేవా సంఘాలు ఉచితంగా వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు . 7 లడ్డూల కౌంటర్లను ఆలయ అధికారులు ఏర్పాటు చేయడంతో పటిష్ట బందోబస్తు మధ్య లడ్డుల విక్రయం కొనసాగింది.. సందర్శన కోసం వచ్చిన భక్తుల కోసం ఆలయ అధికారులు మంచినీరు ఏర్పాటు చేశారు.. శుక్రవారం ప్రారంభమైన చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలు చివరి రోజు ఆదివారం కావడంతో లక్షలాది మంది భక్తులు స్వాములు తరలివచ్చి ఆంజనేయ స్వామిని దర్శించుకుని మాలవిరమణ చేసుకున్నారు.

# మాతా శిశు ఆసుపత్రిలో దారుణం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**





జగిత్యాల మాతా శిశు ఆసుపత్రిలో దారుణం జరిగింది. డెలివరీ కోసం ఆసుపత్రిలో చేరిన గర్భిణీకి ఆసుపత్రి సిబ్బంది నార్మల్ డెలివరీ చేస్తుండగా ప్రైవేటు బాగాలు కట్ అయ్యాయి. దీంతో భవిష్యత్తులో మలం, మూత్రం ఒకే ద్వారం నుండి రావచ్చని, లేదా మల మూత్రాలు వచ్చేది కూడా తెలియని పరిస్థితి ఎదుర్కోవచ్చని వైద్యులు తెలిపారు. దీంతో బాధిత కుటుంబ సభ్యులు తమకు న్యాయం చేయాలని ఆందోళన వ్యక్తం చేశారు.పెద్దపెల్లి జిల్లా ధర్మారం మండలం ఎర్రగుంటపెల్లె గ్రామానికి చెందిన శిరీష అనే గర్భవతి ఈ నెల 11 వ తేదీన కాన్పు కొరకు మాత శిశు ఆస్పత్రిలో చేరగా కాన్పు కొరకు నొప్పులు రావాలని సాధారణ ప్రసవం అయ్యే అవకాశాలు ఉన్నాయని తెలిపి ఈ నెల 12 వ తేదీన నొప్పులు రావడంతో సాధారణ ప్రసవం కొరకు ప్రయత్నించారు. సాధ్యం కాకపోవడంతో వైద్యులు శస్త్ర చికిత్స చేస్తుండగా మల మూత్ర ద్వారాలు కట్ అయ్యాయని వైద్యులు చెప్పినట్టు బాధిత కుటుంబ సభ్యులు తెలి పారు. భవిష్యత్తులో మలమూత్ర విసర్జన ఒకే ప్రదేశం నుండి జరుగు తుందని అంటున్నారు. నా భార్య కు భవిష్యత్తు లో ఏలా ఉంటుంది అసలు ఆమె సాధారణ స్థితి కి వస్తుందా ఇది డాక్టర్ నిర్లక్ష్యం వల్ల జరిగిందా? నర్స్ నిర్లక్ష్యం వల్ల జరిగిందో తెలియడం లేదు. అని ఆమె భర్త సతీష్ సోదరి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆసుపత్రి సిబ్బంది డాక్టర్ల పర్యవేక్షణ లోనే పేషంట్ ఉంచడం జరిగింది మొదటి కాన్పు కావడం వల్లనే ప్రసవం ఆలస్యంగా అవుతది అంతేకానీ నిర్లక్ష్యం ఏమీ లేదు సాధారణ ప్రసవం కావడం వలన కొన్ని విపత్కాల సందర్భాలలో అంటే బిడ్డ బయటకు వచ్చే సమయంలో ఆలస్యం జరగడం వలన పదిమందిలో ఇద్దరికీ ఇలాంటి పరిస్థితి వచ్చే అవకాశం ఉంటుంది కుట్లు వేసే ప్రదేశంలో అనుకోకుండా అలా జరిగింది అని డ్యూటీ వైద్యులు తెలిపారు. ఏది ఏమైనప్పటికీ మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో వరుస ఘటనలు చోటు చేసుకోవడం ఆందోళన కలిగిస్తుందని జిల్లా ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

రాజన్న సిరిసిల్ల

సోమవారం 14 ఏప్రిల్ 2025




# కోటిమంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ధ్యేయం

## - ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**సూర్య, వేములవాడ**

కోటీ మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి, వట్టెంలా, ఫాజులు నగర్ గ్రామాల్లో ఇందిరా మహిళా శక్తి కింద ఐకేపీ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. రైతులు పండించిన పంటలకు మద్దతు ధర ఇస్తూ కొనుగోలు చేస్తున్నామని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా తల్లులను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో రాష్ట్ర వ్యాప్తంగా 50 శాతం కొనుగులు కేంద్రాలను వారికి కేటాయించారని వెల్లడించారు. రైతులకు నాణ్యమైన విద్యుత్, ఎరువులు,మేలైన వంగడాలను ప్రభుత్వం తరుపున అందిస్తున్నామని తెలిపారు. రైతులకు ఏక కాలంలో రైతు ప్రయోజనాలు కోసం 21 వేల కోట్ల మేర రుణమాఫీ చేయడం జరి



గిందని వెల్లడించారు. కొనుగోలు చేసిన ధాన్యం పంపిణీ చేయడం కోసం అదనంగా నూతన లారీ ఏజెన్సీలకు ఇవ్వడం జరిగిందని తెలిపారు. సన్న వడ్లు పండించే రైతులను ప్రోత్సహించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి క్వింటాల్ కు అదనంగా రూ. 500 ఇస్తున్నదని తెలిపారు. గతంలో వడగల వాన వల్ల నష్టపోయిన రైతులకు ఆదుకున్నామని పేర్కొన్నారు. పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని వివరించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు చూడాలని, సరిపడా టార్పలిన్ కవర్లు, గన్ని సంచులు,ఇతర సామాగ్రి అందుబాటులో ఉంచాలని విప్ ఆదేశించారు. రైతులు పండించిన పంట చివరి గింజా వరకు కొంటామని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వంలో మహిళా తల్లులను కోటీశ్వరులు చేయడం కోసం ఇందిర మహిళా శక్తి పథకాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో సుమారు 600 కొట్లు పై చిలుకు బ్యాంక్ లింకజ్ ద్వారా రుణాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో మొదటి విడతలో మహిళా సమైక్య సంఘాలకు బస్సు మంజూరు చేస్తే వేములవాడ రూరల్ మండల మహిళా సమైక్య కు 30 లక్షలతో బస్సు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. మహిళలు ముందుకు వస్తె రైస్ మిల్లు ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం కల్పిస్తాం అన్నారు. రాజీవ్ యువ కిరణాలు ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగిందని తెలిపారు.

# కేంద్రంపై ఒత్తిడి చేయందే బిల్లుల ఆమోదం అసాధ్యం

## - బీసీ సాధికారిత సంఘం నేత పోలాస నరేందర్

**సూర్య, వేములవాడ**

ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి చేయందే బిల్లుల ఆమోదం అసాధ్యం అనిఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు పోలాస నరేందర్ అన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లుల ఆమోధంకై అఖిలపక్షాన్ని డిల్లీకి తీసుకెల్లెదెప్పుడని ప్రశ్నించారు. లేని పోని కొరివితో బిల్లులు తిరిగి రాకుండా ప్రభుత్వం జాగ్రత్త వహించాలన్నారు. అసెంబ్లీ తీర్మానంతో గవర్నర్ ఆమోదంతో కేంద్రానికి పంపిన బిల్లులను మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని సుప్రీం కోర్టు తీర్పు హర్షణీయం అని కొనియాడారు. బీసీలకు స్థానిక సంస్థలలో, విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ వేరు వేరుగా ఉభయ సభల్లో ఏకగ్రీవంగా తీర్మానం చేసి, గవర్నర్ గారి ఆమోదంతో కేంద్రానికి పంపిన బిల్లులు పార్లమెంట్లో చట్టపరంగా, శాస్త్రీయంగా సంపూర్ణంగా ఆమోదం పొందుటకు రాజ్యాంగం లోని తొమ్మిదో షెడ్యూల్లో బిల్లులను చేర్చుటకు గాను రాష్ట్ర ప్రభుత్వం చిత్త శుద్ధితో కృషి చేయాలని, అందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష నేతలను డిల్లీకి తీసుకువెళ్ళి ప్రధానిని, వివిధ రాజకీయ పార్టీల నేతలను, పార్లమెంట్ సభ్యులను కల్పించి వారిని మెప్పించి పార్లమెంట్లో బీసీ



రిజర్వేషన్ బిల్లుల ఆమోదం పొందుటకు కృషి చేయాలని పొలాస నరేందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. పార్లమెంట్లో బీసీ రిజర్వేషన్ బిల్లుల అమొదంకై రాష్ట్ర ప్రభుత్వం పక్షాన అఖిలపక్ష కమిటీని డిల్లీకి తీసుకవెళ్ళి ప్రధానిని కల్పిస్తామని, ముఖ్యమంత్రి నిండు అసెంబ్లీలో ప్రకటించిన విషయాన్ని గుర్తుచేస్తూ, ఇచ్చిన హామీ మేరకు ప్రధానిని కల్పించాలని,పార్లమెంట్లో చట్టబద్ధంగా బీసీ బిల్లులు ఆమోదం పొందే వరకు ఢిల్లీలోనే మకాం వేసి బీసీ రిజర్వేషన్ బిల్లులను చట్టబద్ధంగా సాధించాలని రాష్ట్ర ముఖ్యమంత్రిని నరేందర్ కోరారు. అసెంబ్లీ తీర్మానంతో, రాష్ట్ర గవర్నర్ల ఆమోదంతో కేంద్రానికి పంపిన బిల్లులను మూడు నెలల్లో రాష్ట్రపతి, కేంద్ర ప్రభుత్వం ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలని, మూడు నెలల్లో ఏదో ఒక నిర్ణయం తీసుకోవడం సాధ్యం కాకపోతే, అందుకు కారణాలను రాష్ట్ర ప్రభుత్వాలకు తెలుపాలని, మూడు నెలల కంటే ఎక్కువ రోజులు రాష్ట్రపతి వద్దగాని కేంద్ర ప్రభుత్వం వద్దగాని పెండింగ్లో ఉంచుకోరాధని సుప్రీం కోర్టు తాజాగా తీర్పు నివ్వడం పట్ల పొలాస నరేందర్ హర్షం ప్రకటించారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లులు ఉభయసభల తీర్మానంతో,గవర్నర్ గారి ఆమోదంతో కేంద్రానికి పంపిన బిల్లులు లేని పోని కొరివిలతో రాష్ట్రానికి తిరిగి రాకుండా రాష్ట్రపతిచే, కేంద్ర ప్రభుత్వంచే చట్టబద్ధంగా ఆమోదం పొందేలా రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా కృషి చేయాలని నరేందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. బీసీ రిజర్వేషన్ బిల్లుల ఆమోదం పొందదంలో కొన్ని రాజకీయపార్టీల నేతలు బిన్న అభిప్రాయాలతో ఉన్నారని,బిల్లులు ఆమోదం పొందకుండా కొన్ని కుట్రలు జరుపుటకు ప్రయత్నాలు సాగిస్తున్నట్లు తెలుస్తుందని,బీసీ రిజర్వేషన్ల అమలులో ఎన్ని ఆటంకాలు ఎదురైనను, ఎన్ని కుట్రలు పన్నినను వాటన్నింటిని ఎదుర్కొంటూ, అందరినీ సమన్వయపరుస్తూ,బీసీలంత ఐక్యంగా ఉండి పార్లమెంట్లో చట్టపరంగా బిల్లులు ఆమోదం పొందునట్లు కృషి చేయాలని,బీసీ రిజర్వేషన్ బిల్లులు లేని పోని కోరివిలతో రాష్ట్రానికి తిరిగి రాకుండా అప్రమత్తంగా ఉండాలని బీసీ సంఘాలకుపొలాస నరేందర్ విజ్ఞప్తి చేశారు.

## సిరిసిల్లలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

**సూర్య సిరిసిల్ల టౌన్**





భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు..జై భీమ్..జై సంవి ధాన్ కార్యక్రమాన్ని పలు వార్డులలో నిర్వహించారు. అఖిల భారత కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు సిరిసిల్ల పట్టణంలోని శాంతినగర్ లోని 2,14 వార్డులలో భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం పాదయాత్ర చేపట్టారు. సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేసి రాజ్యాంగ పరిరక్షణ కోసం పాదయాత్రను సాగిస్తూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల్ని ప్రజలకు వివరిస్తూ ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అనేక పథకాలను అమలు చేస్తూ ముందుకు సాగుతున్నారని,ఇక్కడి నేత కార్మికులను ఆదుకునే దిశగా చీరల ఆర్డర్లను ఇస్తున్నారని తెలిపారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనఅందరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సంగీతం శ్రీనివాస్,జిల్లా మహిళా అధ్యక్షురాలు కాముని వనిత,వెంగళ లక్ష్మీ నర్సు,వెంగళ అశోక్, చింతకుంట మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## గరుడ వాహనంపై సీత రాముడు

**- భక్తులతో కిటకిటలాడిన రామాలయం**

**సూర్య, గంభీరావుపేట**



మండల కేంద్రంలోని శ్రీ సీతారామ స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. భక్తులతో రామాలయం కిటకిటలాడింది. బ్రహ్మోత్సవాల్లో భాగంగా వేద పండితుల మంత్రోచ్ఛరణ నడుమ ఆదివారం హొమం బలిహరణం నిర్వహించారు. శ్రీ సీతారామ స్వామి వారు గరుడ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. గరుడ వాహనంపై పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు.వేలాది మంది భక్తులు స్వామి వారిని



దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.ఒగ్గు కళాకారుల నృత్యాలు అలరించాయి. స్వామి వారికి మహిళలు మంగళ హారతులతో పెద్ద ఎత్తున స్వాగతం పలికారు.

## వీటీడీఏ కార్యదర్శిగా కలెక్టర్ బాధ్యతలు

**సూర్య, వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వేములవాడ ఆలయ అభివృద్ధి అథారిటీ కార్యదర్శి బాధ్యతలు నిర్వర్తించనున్నారు. పరిపాలన కారణాల వల్ల ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సూచన మేరకు వీటీడీఏ కార్యదర్శిగా కలెక్టర్‌కు కార్యదర్శి బాధ్యతలు అప్పగించారు. ఈ ఉత్తర్వులు తక్షణమే అమల్లోకి రానున్నాయి.



AVTDA/1/25/86 12/04/2025

GOVERNMENT OF TELANGANA

OFFICE OF COLLECTOR AND DISTRICT MAGISTRATE,RAJANNA SIRCILLA DISCTRICT, IDOC, RAJANNA SIRCILLA

Present:- Sandeep Kumar Jha, I.A.S

OFFICE ORDER

Ref:- Instructions of Honourable MLA, Vemulvada & Government Whip.

Vide reference cited above , Sandeep Kumar Jha, I.A.S , Vice Chairman, Vemulvada Temple Development Authority is places in charge of Secretary, Vemulvada Temple Development Authority with immediate effect on administrative grounds. The order comes into force with immediate effect.

Collector and District Magistrate
Rajanna Sircilla

## నూతన ఎస్ఐ గా ప్రేమానందం బాధ్యతలు స్వీకరణ

**సూర్య, గంభీరావుపేట**



గంభీరావుపేట పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్‌గా ఎస్ ప్రేమనందం ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు జూదం అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. ఉంది నూతన ఎస్సైకి శుభాకాంక్షలు తెలిపారు.

## రాజన్నను దర్శించుకున్న ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి

**సూర్య, వేములవాడ**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని ఆదివారం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో వారికి ఆలయ అర్చకులు శేష వస్త్రం కప్పి వేదోక్త ఆశీర్వచనం చేశారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**సూర్య రాజన్న సిరిసిల్ల**



సిరిసిల్ల పట్టణంలోని 17వ వార్డు లబ్ధిదారులకు మాజీ వార్డు కౌన్సిలర్ గుండ్ల పెల్లి నీరజ పూర్ణచందర్ సీఎంఆర్ ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఆదివారం సిరిసిల్ల పట్టణంలోని 17వ వార్డులో జరిగిన కార్యక్రమంలో ఆమె లబ్ధిదారులకు చెక్కులను అంద జేశారు. బూర శివప్రసాద్‌కు 25 వేలు, కామారపు జయకు 15 వేలు, బోగ వెంకటేశ్వర్లుకు 9 వేలు, పులి మణికంఠకు 9 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్ధిదారులు సిరిసిల్ల శాసనసభ్యులు, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావుకు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మాజీ కౌన్సిలర్ గుండ్లపెల్లి పూర్ణచందర్, వార్డు సభ్యులు వట్టిమళ్ళ భాస్కర్, గడ్డం రఘు పాల్గొన్నారు.

# కార్మికులను బానిసలుగా చేసే 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

**- మే 20 న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి**

**- అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. జయలక్ష్మి**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




కేంద్ర బిజెపి ప్రభుత్వం దేశంలోని కార్మిక వర్గాన్ని యాజమాన్యాలకు బానిసలుగా మార్చేందుకు 4 లేబర్ కోడ్ లను తిసుకొచ్చింది. వాటిని అమలు జరపకుండా మోడీ సర్కారుపై ఒత్తిడి తెచ్చేందుకు మే 20న కేంద్ర కార్మిక సంఘాలు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపు నిచ్చాయి. ఈ సమ్మెలో జగిత్యాల జిల్లాలోని అంగన్వాడీ టీచర్లు, అయాలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్లు, హెల్పర్స్ యూనియన్ (సీఐటియూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జయలక్ష్మి పిలుపునిచ్చారు. ఆదివారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని సీఐటియూ కార్యాలయంలో అంగన్వాడీ యూనియన్ ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షురాలు ఎ.రజిత అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య వక్తగా హాజరైన పి.జయలక్ష్మి మాట్లాడుతూ మోడీ సర్కార్ కార్మికవర్గాన్ని తుడిచి పెట్టేందుకు చేస్తున్న ప్రయత్నాలను తిప్పి కొట్టాలన్నారు. లేబర్ కోడ్లు అమల్లోకి వస్తే కార్మికులు యాజమాన్యాలకు బానిసలుగా మారే ప్రమాదముంది. ఎన్నో పోరాటాలు, త్యాగాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలు, కార్మిక సంఘాలు కనుమరుగవుతాయి. రాజ్యాంగం కల్పించిన ప్రాధమిక హక్కులు హరించుకు పోతాయి. కార్పొరేట్ల ప్రయోజనాల కోసమే లేబర్ కోడ్లను అమల్లోకి తెస్తున్నారు. 12 గంటల పనిని చట్టబద్ధం చేస్తున్నారు. సామాజిక భద్రతా పథకాలకు నిధులు తగ్గిస్తున్నారు. ఈ దేశంలో సంపదను సృష్టించే కార్మిక వర్గ ప్రయోజనాలను కాదని కేంద్రంలోని బీజేపీ సర్కార్ కార్పొరేట్లకు, పెట్టుబడి దారులకు వత్తాసు పలుకుతోంది. కేంద్రం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మే 20న జరగనున్న సార్వత్రిక సమ్మెను చరిత్రలో నిలిచి పోయేలా కార్మికులు ఐక్యంగా సమ్మెను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియూ జగిత్యాల జిల్లా కన్వీనర్ పుప్పాల శ్రీకాంత్, అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి జ్యోతి, జిల్లా కార్యదర్శి జి.స్వప్న నాయకులు సౌజన్య,సూజత పాల్గొన్నారు.

# మోడీ కృషితోనే మధ్య తరగతి ప్రజలకు సంక్షేమంచేయూత

**- బిజెపి జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు**

**సూర్య కోరుట్ల రూరల్**



భారతీయ జనతా పార్టీ కోరుట్ల మండల పార్టీ పక్షాన కోరుట్ల మండలంలోని పైడిమడుగు గ్రామంలో గావ్ చలో బస్తీ చలో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ యాదగిరి బాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తర్వాత దశాబ్ద కాలంగా గ్రామాల్లో అన్ని రకాల ప్రజలు అభివృద్ధి చెందుతున్నారని వారందరికీ రేషన్ బియ్యం కావచ్చు ఉజ్వల పథకం కింద గ్యాస్ సిలిండర్లతో పాటు ప్రతి ఒక్కరికి బ్యాంకు ఖాతాలు ఉండాలన్న ఉద్దేశంతో యోజన ద్వారా సాధన కుటుంబానికి కూడా బ్యాంక్ అకౌంట్ లు అందరికీ అందుబాటులో ఉండే విధంగా చూస్తూ అలాగే సాధారణ కూలికి కూడా జీవిత బీమా అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో కేవలం 20 రూపాయలతో 2 లక్షల వరకు ఉచిత భీమా అని అందించిన ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం అని 14 ఫైనాన్స్, 15 ఫైనాన్స్‌ల ద్వారా ఎన్నో రకాల అభివృద్ధి పనులు కేంద్ర ప్రభుత్వం ద్వారానే జరుగుతుందని అలాగే జరగబోయే అంబేద్కర్ జయంతి సందర్భంగా పైడిమడుగు గ్రామంలోని అంబేద్కర్ విగ్రహాన్ని శుభ్రపరిచి పూలమాలలతో అలంకరించారు, ఈ కార్యక్రమంలో బిజెపి కోరుట్ల మండల అధ్యక్షు లు పంచిరి విజయకుమార్, పార్లమెంట్ కో- కన్వీనర్ గుంటుక సదాశివ్ గావుచేలో బస్తీ చేలో కార్యక్రమంలు నియోజకవర్గం కన్వీనర్ పీసు రాజేందర్ రెడ్డి, యూసుఫ్ నగర్ సర్పంచ్ గుగ్గిళ్ళ తుకారాం గౌడ్, వెంకటాపూర్ సర్పంచ్ తోట లింగారెడ్డి, ఉపసర్పంచ్లు గంగ నరసయ్య, తిరుపతిరెడ్డి, చిన్న మెట్ పల్లి పాక్స్ వైస్ చైర్మన్ బొలిశెట్టి రాజేందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు అంబల్ల సుదర్శన్, శ్రీపతి రెడ్డి, భూమేష్, శేఖర్, ఎర్రన్న, భూమి వినోద్, మోత్కూరు శివ, జూలూరు నరసింహులు, సల్లలింగారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెన్షన్ సవరణ బిల్లు రద్దు చేయాలి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



పెన్షన్లకు కోతలు పెట్టే కేంద్ర ప్రభుత్వము లోక సభలో ఆమోదించుకున్న పెన్షన్ సవరణ బిల్లును వెంటనే రద్దు చేసుకోవాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని టీ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా సంఘ కార్యాలయంలో ఎంప్లాయిస్ వాయిస్ పత్రిక అభిమానుల ఆధ్వర్యంలో పాత పెన్షన్ దారులకు హాని చేసే బిల్లు సవరణను రద్దు చేసుకోవాలి అనే విషయంలో జిల్లా స్థాయి చర్చావేదిక నిర్వహించారు. ఈ వేదికలో ప్రధాన వక్తగా టీ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ 2025-2026 ఆర్థిక బిల్లులో భాగంగా లోక సభలో గుట్టు చప్పుడు కాకుండా పెన్షన్ సవరణ బిల్లును కేంద్రం ఆమోదింపజేసుకోవడం పాత పెన్షన్ దారులకు గొడ్డలి పెట్టుగా పేర్కొన్నారు. పెన్షనర్లను పాత,కొత్త పెన్షన్ దారులుగా విడదీయడం ఈ బిల్లులోని ముఖ్య విషయమన్నారు. ఈ బిల్లులోని సవరణల ద్వారా వేతన సవరణల ఫలితంగా వచ్చే లాభాలను వేతన కమిషన్ సిఫార్సులు అమలైన తేదీ తర్వాత పదవీవిరమణ పొందిన ఉద్యోగులకే వర్తిస్తాయి. ఆ తేదీకి ముందు రిటైర్ అయిన పెన్షనర్లకు పేకమిషన్ చేసిన సిఫార్సు చేసిన లాభాలు వర్తించవు. పెన్షన్ హక్కులు,లాభాలు ఎవరికి వర్తించాలో ప్రభుత్వమే నిర్ణయిస్తుంది . పెన్షనర్లను పదవీవిరమణ తేదీ ఆధారంగా వేరు చేయడం ఆసమంజసమని గతంలో సుప్రీంకోర్టు తీర్పు నిచ్చిందని, ఈ సవరణ బిల్లు ఆతీర్పును నిర్వీర్యం చేసేలా ప్రభుత్వంకు అధికారం కల్పిస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ బిల్లు చట్ట రూపంలోకి రాగానే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తే పెన్షనర్లు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతారని వ్యయసాయ మార్కెట్ పెన్షన్ దారుల జిల్లా అధ్యక్షుడు గౌరిశెట్టి విశ్వనాథం ఆందోళన వ్యక్తం చేశారు. పెన్షన్లకు కోతలు పెట్టె కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పెన్షనర్లతో పాటు,అఖిల భారత స్థాయిలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వ సంస్థల ఉద్యోగులు సంఘటితమై దేశ వ్యాప్తంగా సుదీర్ఘ ఉద్యమాన్ని సాగించాల్సిన అవసరం ఉందని పెన్షన్ సవరణ బిల్లును రద్దు చేయాలని పలువురు వక్తలు కేంద్ర ప్రభుత్వంను డిమాండ్ చేశారు. ఈ చర్చావేదికలో సంధాన కర్తగా రిటైర్డ్ తహశీల్దార్ పి.సి.హన్మంత్ రెడ్డి ,పెన్షనర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు వెల్మల ప్రకాష్ రావు, ఎం.డి.యాకూబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల ఆశోక్ రావు, సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్,జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాధర్,మెట్ పల్లి అధ్యక్షుడు వి.ప్రభాకర్ రావు,మల్యాల అధ్యక్షుడు ఎం.డి.యాకూబ్, జిల్లా,యూనిట్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

## గల్ఫ్ పాటల పోటీల్లో ప్రతిభ చాటిన వెల్లుల్ల యువకుడు

**సూర్య మెట్‌పల్లి**



యూఏఈలో 'మా గల్ఫ్' పదో వార్షికోత్సవం సందర్భంగా గల్ఫ్ కార్మికులకు ఆన్ లైన్‌లో నిర్వహించిన పాటల పోటీల్లో మెట్‌పల్లి మండలం వెల్లుల్లకు చెందిన ప్రవాసిమిత్ర లేబర్ యూనియన్ యూఏఈ అధ్యక్షుడు బత్తిని రాజగౌడ్ ప్రతిభ కనబర్చారు. పదిహేను రోజుల క్రితం గల్ఫ్ కార్మికులకు పాటల పోటీ కోసం ఆన్ లైన్ లో పాట పాడిన వీడియో పంపాలని తెలుపగా ఆన్ లైన్ లో తన పాట పంపినట్లు రాజా గౌడ్ తెలిపారు. ఈ పోటీల్లో తృతీయ స్థానంలో నిలిచినట్లు, వారం రోజుల్లో జరిగే కార్య క్రమంలో బహుమతి ప్రదానం చేయనున్నట్లు నిర్వాహకులు సమాచారమిచ్చారని ఆయన పేర్కొన్నారు. రాజా గౌడ్ సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటూ గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం పోరాటం చేస్తూ కార్మికులకు అండగా నిలుస్తున్నారు.

## గుర్తుతెలియని వ్యక్తులు విద్యుత్తు మోటర్ వైర్ల చోరి

**సూర్య కోరుట్ల రూరల్**



మండలంలోని యూసుఫ్ నగర్ ఐలాపూర్ గ్రామాల మధ్యలో కొత్త కుంట చెరువు క్రింద బసవేణి రాజం, రైతు పంట పొలాల్లోని బోరింగ్ విద్యుత్తు స్తంభం మోటర్ నువ్వు కలిపే హై టెన్షన్ వైర్‌ను కత్తిరించితో విద్యుత్ మోటార్, రిగ్ వైరు కనెక్షన్ బాక్స్‌ను గుర్తుతెలియని దొంగలు దొంగిలించారని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు, మిగతా రైతులు కూడా ఇలాంటి సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తగా మెదలాలని గ్రామ ప్రజలకు సూచించారు. గుర్తుతెలియని వ్యక్తులు ఎవరైనా కనబడితే వారి గురించి సమాచారం సేకరించాలని గ్రామ ప్రజలు తెలిపారు.

## నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకులు అందజేత

**సూర్య ఇబ్రహీంపట్నం**



జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ గ్రామానికి చెందిన మెండె చిన్న ముత్తన్న (32) గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధ పడుతున్నాడు. ఆసుపత్రిలో చూపించుకోవడానికి కూడా డబ్బులు లేకపోవడంతో వారం రోజులుగా మంచానికే పరిమితం అయి, చివరికి నిస్సహాయక స్థితి లో తేది 6 మార్చి, గురువారం రోజున తుది శ్వాస విడిచాడు. ఇతనికి భార్య లక్ష్మి (28), ముగ్గురు పిల్లలు ఉన్నారు. పిల్లలు కూతురు (9), ఇద్దరు కొడు కులు (కవలలు) 4 సంవత్సరాలు. మూడు పదుల వయస్సు లోనే భర్త ఆకస్మిక మృతితో భార్య, పిల్లలు అనాధలుగా మారారు. భార్య లక్ష్మీ కూడా ప్రస్తుతం అనారోగ్యంతో బాధ పడుతుంది. ప్రస్తుతం భార్య, పిల్లలు ఆపాన్నా హాస్తాం కోసం ఎదురు చూస్తున్నారు అని అమ్మ చారిటబుల్ ట్రస్ట్ మెట్పల్లి వారికి తెలియడంతో జగ్గాసాగర్ గ్రామానికి చెందిన ఇల్లందుల శ్రీధర్-శ్రీలత కుమారుని జన్మదిన సందర్భంగా వర్ష కొండ గ్రామనికి చెందిన నిరుపేద నిరుపేద కుటుంబానికి ఎస్సై అనిల్ చేతులమీదుగా నిత్యవసర సరుకులు అందించడం జరిగింది.

## వృద్ధులకు ఉచితంగా రక్త పరీక్షలు

**సూర్య కోరుట్ల ప్రతినిధి**



వృద్ధుల సంక్షేమ సంఘం కోరుట్ల వారి ఆధ్వర్యంలో ప్రసాద్ డైగ్నిక్ సెంటర్ కురుట్ల వారి సౌజన్యంతో 60 సంవత్సరాల వయసు నిండిన వయోవృద్ధులకు ఉచితంగా రక్త నమూనాల ఉచిత కేంద్రం ఏర్పాటు చేసి వారికి పరీక్షలు సి. ప్రభాకర్ భవన్లో ఆదివారం రోజున నిర్వహించారు. 72 మంది వృద్ధులు ఈ రక్త నమూనా సౌకర్యంలో పాల్గొని సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వృద్ధుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు చెన్న విశ్వనాథం, అధ్యక్షులు రాచకొండ పెద్ద దేవయ్య, ఉపాధ్యక్షులు సికారి గంగాధర్, ఎండి మౌలానా సత్తార్, చింతా భూమేశ్వర్, గోపం లక్ష్మీనారాయణ, కవి రచయిత రాస భూమయ్య, లాబ్ టెక్నీషియన్ వనమాల ప్రసాద్, సిబ్బంది ఎన్నం రాధా, సుతారి రాములు తదితరులు పాల్గొన్నారు.


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
పెద్దపల్లి
సోమవారం 14 ఏప్రిల్ 2025



# రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యత

**- గింజ కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తున్నాం - చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించాం**
**- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, గింజ కటింగ్ లేకుండా వరి ధాన్యం కొనుగోలు చేస్తూ, చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. ఆదివారము కాల్వ శ్రీరాంపూర్ మండలం లో పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు విస్తృతంగా పర్యటించారు. మండలంలోని మడిపల్లి కాలనీ, అంకంపల్లి, మడిపల్లి, ఆశన్నపల్లి, పెగడపల్లి, కాల్వ శ్రీరాంపూర్ గ్రామాల్లో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ముందుగా ప్రారంభానికి వచ్చిన ఎమ్మెల్యే విజయ రమణారావుకు సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రం రెడ్డి, వైస్ చైర్మన్ కామిడీ సంధ్య వెంకట్ రెడ్డి లు డైరెక్టర్లతో కలిసి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. అనంతరం గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్య కొనుగోలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, కొనుగోలు విషయంలో



ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోని వడ్లు విక్రయించుకొని ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధర పొందాలన్నారు. వడ్ల కొనుగోలులో ఎలాంటి కట్టింగ్‌లు ఉండవని ఎవరైనా కట్టింగ్ అంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఎస్సారెస్పీ కాలువల హుస్నేన్ మియా వాగును నమ్ముకొని పంటవేసిన ప్రతి రైతు గుంట భూమి ఎండిపోకుండా సాగునీరు అందించిన ఘనత మాదే నన్నారు. టేలాండ్ ప్రాంతా చివరి భూములకు సాగునీరు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు.యాసంగిలో కూడా సన్న వడ్లకు ప్రభుత్వం బోనస్ అందిస్తుందన్నారు. గత పది సంవత్సరాల ప్రభుత్వ ఆయాంలో రైతుల నుండి వరి ధాన్యం కొనుగోలులో క్వింటాల్కు పది నుంచి 15 కిలోల వరకు కోత పెట్టి రైతన్నలను నట్టేట ముంచారన్నారు. అనుకోకుండా అకాల వర్షం పడితే రైతులు తడిసిన ధాన్యాన్ని ఉప్పు నీళ్లు కలిపి ఎండబోసి ఆ ధాన్యమును ప్రత్యేకంగా కాంటాలు వేయిస్తే గింజ కటింగ్ లేకుండా అమ్మి ఇచ్చే బాధ్యత నాదేనన్నారు. సన్నబడ్లకు గత వర్షాకాలంలో మన నియోజక వర్గంలో 59 కోట్ల 62 లక్షలు రైతులకు బోనసం ఇవ్వడం జరిగిందన్నారు ఈసారి కూడా సన్న బట్లకు 500 బోనస్ అందించడం జరుగుతుందన్నారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ ,సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రం రెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ కామిడీ సంధ్య వెంకట్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సదయ్య, సీఈఓ కొల్లేటి శ్రీనివాస్, నాయకులు రావి సదానందం, బంగారు రమేష్, అరెల్లి రమేష్,మంద వెంకన్న, మాదాసి సతీష్, పొట్యాల మొండయ్య,జంగా శ్రీనివాసరెడ్డి, కొత్తూరు మొండయ్య, అల్లం దేవేందర్, ఎనగంటి రవి, రాణవేన శ్రీనివాస్, చలిగంటి రామచంద్రం, ద్యాగేటి రామచంద్రం, నరసింహారెడ్డి, సదయ్య, కొమురయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

**- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



రైతుల సంక్షేమమే ధ్యేయంగా.. రైతును రాజుగా చేసే విధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. కమాన్‌పూర్ మండలం లోని జూలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల ఆదర్శనగర్‌లో ఆదివారం పి.ఏ.సి.ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరంలో 40 వేల కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం ఖర్చు పెట్టడం జరిగిందన్నారు. రైతులు పండించిన ప్రతి వరి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తోందన్నారు. వరి ధాన్యం విక్రయించే రైతులందరికి కనీస మద్దతు ధరతో వరిధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. రైతుల సంక్షేమం, అభ్యున్నతే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం తగు ప్రణాళికతో ముందుకు సాగుతుందన్నారు. అంతకు ముందు కమాన్ పూర్ మండల కేంద్రంలోని స్వర్గీయ మాజీ శాసన సభ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాదరావు విగ్రహానికి మంత్రి శ్రీధర్ బాబు తన తనయుడితో కలిసి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కమాన్ పూర్ గ్రామ పంచాయతీ సఫాయి కార్మికులకు, కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులకు, నాయకులకు శ్రీపాదరావు వర్ధంతిని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన షీల్డ్‌ల బహుకరణ కార్యక్రమంలో పాల్గొని పలువురికి షీల్డ్ లు అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## రాజీవ్ రహదారిపై లారీ బోల్తా

**సూర్య, పాలకుర్తి**



బసంత్ నగర్ బుగ్గ ప్రాంతంలోని రాజీవ్ రహదారిపై ఆదివారం బూడిద లారి బోల్తా పడింది. గోదావరిఖని నుండి పెద్దపెల్లి వైపు వెళ్తున్న బూడిద లారీ అదుపుతప్పి పడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్‌కు స్వల్ప గాయాలు కాగా క్లీనర్ క్షేమంగా బయటపడ్డారు.

## విజ్ఞన్న క్రికెట్ టోర్నమెంట్ విజేతగా కొత్తపల్లి జట్టు


**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలంలోని హనుమంతుని పేట గ్రామంలో గన్నమనేని తిరుపతి రావు ఆధ్వర్యంలో నిర్వహించిన విజ్ఞన్న క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్‌లో కొత్తపల్లి జట్టు విజేతగా గెలిచింది.హనుమంతుని పేట కొత్తపెల్లి గ్రామాల మధ్య ఫైనల్ మ్యాచ్ హోరాహోరీ జరిగింది. క్రికెట్ మ్యాచ్ తిలకించి గెలుపొందిన జట్టుకు శాసనసభ్యులు చింతకుంట విజయ రామారావు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని, గెలుపు ఓటములు సహజమని, యువత క్రీడల్లో రాణిం చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా వినోద్‌కుమార్

**సూర్య-పెద్దపల్లి రూరల్**




కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసి యేషన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా పెద్దపల్లి జిల్లా కేంద్రానికి చెందిన మాదూరి వినోద్ కుమార్ ఎన్నికయ్యారు. పెద్దపల్లి పట్టణంలోని సిరి ఫంక్షన్ హాల్‌లో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి పోస్టులకు ఆదివారం ఎన్నికలు నిర్వహించారు. వినోద్ కుమార్ అధ్యక్షులుగా 183 ఓట్ల ఆధిక్యం తో లక్కం విక్షపతిపై గెలుపొంది హ్యాట్రిక్ సాధించారు. ప్రధాన కార్యదర్శిగా కడియం రాజేందర్ 273 ఓట్ల ఆధిక్యం తో శీలం చంద్రశేఖర్ గెలిచారు. కోశాధికారిగా పల్లెర్ల కృష్ణ ప్రసాద్‌పై పోలు సతీష్ 271 ఓట్లతో గెలిచారు. ఈ సందర్భంగా వినోద్‌కు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీపాదరావు సేవలు మరువలేనివి

**- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



స్వర్గీయ శ్రీపాదరావు సేవలు ఈ ప్రాంత ప్రజలు మరువలేని వని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆదివారం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వర్గీయ శ్రీపాదరావు వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సదయ్య, నాయకులు ఎండి మునీర్, మాదాసి సతీష్, మంద వెంకన్న, బంగారు రమేష్, అల్లం దేవేందర్, రానవేన శ్రీనివాస్, ఉప్పుల శ్రావణ్, పొట్యాల మొండయ్య, శ్రీశైలం తదితరులు ఉన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య ధర్మారం**



ధర్మారం మండలంలోని నంది మేడారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరవ తరగతి నుంచి పదవ తరగతి చదివిన విద్యార్థులు 1994-1995 సంవత్సరం పదవ తరగతి పూర్తియిన 30 సంవత్సరాల తర్వాత తాము చదువుకున్న పాఠశాలలో కలుసుకొని యోగక్షేమాలు తెలుసుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు చదివిన బడి పరిసరాలను చూసి భాగోద్వేగానికి గురయ్యారు.నాడు గురువులు నేర్పిన క్రమశిక్షణ చదవుతో ఈరోజు వివిధ స్థాయిలో ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా తమకు పాఠాలు చెప్పిన గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాపి రెడ్డి, నర్సింగం పాల్గొని పూర్వ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఆకారి రాజేశం, బోయిని తిరుపతి, దంపెటి శ్రీనివాస్,బందెల వంశీధర్, పొన్నవేని కొమరయ్య, ఏంపల్లి శ్రీప్రవీణ్, బద్ధం తిరుమలరెడ్డి, పి.యతీశ్వర్ రెడ్డి, పి.లింగమూర్తి, తోకల వంశి, గుమ్ముల నర్సయ్య, వి.సుదర్శన్ నూనె రవి, బి.గోపి కిషన్, సిహెచ్ సత్యనారాయణ, కాంపల్లి శేఖర్, ఆర్.వంశీప్రియ, బి.సుజాత, ఏ.పద్మజ, మంజుల, ప్రసన్న కుమారి, టి.విజయ, జి. మంగ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీపాద సేవలు మరువలేనివి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



స్వర్గీయ మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాద రావు రాష్ట్రానికి, కరీంనగర్ ఉమ్మడి జిల్లాకు చేసిన సేవలు మరువలేనివని పెద్దపల్లి, సుల్తానాబాద్ మాజీ మున్సిపల్ చైర్మన్లు ఎల్. రాజయ్య, గాజుల లక్ష్మీ రాజమల్లు అన్నారు. శ్రీపాద రావు వర్ధంతిని పురస్కరించుకుని పెద్దపల్లి మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కరీంనగర్ బస్టాండ్ వద్ద శ్రీపాద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శ్రీపాద రావు చేసిన సేవలను కొనియాడారు. శ్రీపాద రావు ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. మున్నూరు కాపు సంఘం నాయకులు తూముల శ్రీనివాస్, ఆకుల వివేక్ స్వామి, మంథని మాజీ మార్కెట్ చైర్మన్ ఆకుల కిరణ్, కొట్టె రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ తొలితరం కమ్యూనిస్టు కీ.శే. తానిపర్తి కాంతారావు

## - పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు

**సూర్య ఎలిగేడు**



ప్రజాతంత్ర ప్రగతిశీల కమ్యూనిస్టు నాయకుడు, స్వాతంత్ర సమరయోధుడు కీ.శే. తానిపర్తి కాంతారావు సమ సమాజ స్థాపన కోసం చేసిన సేవలు చిరస్మరణీయమైనవని స్థానిక శాసన సభ్యులు చింతకుంట విజయరమణారావు అన్నారు. మండలంలోని సుల్తాన్ పూర్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన తానిపర్తి కాంతారావు సంస్మరణ సభలో ఆయన పాల్గొన్నారు. తానిపర్తి కాంతారావు చిత్రపటానికి పూలు వేసి, నివాళులు అర్పించారు. జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల సుల్తాన్ పూర్ బడిపిల్లలు రాసిన "ఆట కోయిల లు" పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ పుస్తకాన్ని కీర్తిశేషులు తానిపర్తి కాంతారావు, శ్రీమతి సుశీల దంపతులకు అంకితం చేశారు. ఈ సందర్భంగా విజయరమణారావు మాట్లాడుతూ, తానిపర్తి కాంతారావు విద్యార్థి దశలోనే రజాకార్ వ్యతిరేక ఉద్యమంలో పాల్గొన్నారని, ఆయన చేసిన పోరాటాలు, ఆచరించిన సిద్ధాంతాలు ఆదర్శ వంతమైనవని, నేటి రాజకీయ నాయకులకు అనుసరణీయమైనవన్నారు. కీర్తిశేషులు తానిపర్తి కాంతారావు సుల్తానపూర్ సర్పంచుగా 1964 నుండి 1988 వరకు వరుసగా 24 సంవత్సరాల పాటు అమూల్యమైన సేవనందించారని కొని యాడారు. సర్పంచ్ గా ఆయన గ్రామంలో ఎస్సీ కాలనీ, బీసీ కాలనీలకు రూపకల్పన చేశారన్నా రు. గ్రామానికి కరెంటును తొలిసారిగా పట్టుకొ చ్చారన్నారు. స్వాతంత్ర సమరయోధునిగా సమ సమాజ నిర్మాణం కోసం కృషి చేయడంతో పాటు, ప్రజా ప్రతినిధిగా తానిపర్తి కాంతారావు చిరస్మరణీయులని కొనియాడారు. ఈ సందర్భం గా సుల్తానపూర్ ప్రభుత్వ పాఠశాల పిల్లలు రాసిన కథలను పుస్తకంగా తీసుకురావడం అభినందనీయం అన్నారు. పిల్లల్లో దాగి ఉన్న ప్రతిభాపాటవాలను పాఠశాల స్థాయిలోనే గుర్తించి, వెలికి తీయాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ అర్శనపల్లి వెంకటేశ్వరరావు, కాంతారావు కుమారులు తానిపర్తి సత్యనారాయ ణ రావు, రవీందర్ రావు, దామోదర్ రావు, మహేందర్ రావు, రంగారావు, వెంగళరావు, "ఆట కోయిలలు" పుస్తక సంపాదకులు, కవి రచయిత కూకట్ల తిరుపతి తదితరులు పాల్గొ న్నారు. ఆట కోయిలలు పుస్తకాన్ని జిల్లాలోని గ్రంథాలయాలు, కళాశాలలు, పాఠశాలలకు ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## భవన నిర్మాణ కార్మికులకు నిత్యం పని కల్పించాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**



భవన నిర్మాణ కార్మికులకు నిత్యం పని ఉండేలా చూడాలని జిల్లా ఎఐటియుసి కార్మిక భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఏఐటీయూసీ భవన నిర్మాణ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తం గా ప్రతిరోజు ఇసుక,మొరంనకు పర్మిషన్లు ఇవ్వాలని, కార్మికులకు ఇసుక లేక పనులు దొరకక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వారి కుటుంబా లు పూట గడవక పస్తులు ఉండే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. రెవెన్యూ అధికారులు, జిల్లా కలెక్టర్ కార్మికుల పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ప్రతి రోజు ఇసుక,మొరంనకు పర్మిషన్లు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు అజ్జ వేణు,సదానందం పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణంలోని స్థానిక తిప్పాపూర్ అంబేద్కర్ విగ్రహానికి టౌన్, మండల బిజెపి నాయకు లతో కలిసి అంబేద్కర్ విగ్రహా శు ద్ధి,బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమ్మరిశంకర్ హాజరయ్యారు. బీజేపీ పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీదర్, బీజేపీ రాష్ట్ర నాయకులు సంటి అంజిబాబు, మాజీ పట్టణ అధ్యక్షుడు రేగుల సంతోష్ బాబు, పిన్నింట్ హన్మండ్లు, బిల్లా కృష్ణ, కట్కం శ్రీనివాస్, రేగుల శ్రీకాంత్, మామిండ్ల లక్ష్మీరాజ్యం, సగ్గు రాహుల్, వాసం మల్లేశం, నేరెళ్ళ సాయి, పట్టణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రాజన్న సేవలో దేవాదాయ శాఖ అడిషనల్ కమిషనర్ శ్రీనివాస్ రావు

**సూర్య వేములవాడ**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని ఆదివారం దేవాదాయ శాఖ అడిషనల్ కమిషనర్ శ్రీని వాస్ రావు దర్శించుకున్నారు. స్వామి వారికి కోడె మొక్కు చెల్లిం చుకున్న పిదప స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చ కులు వారికి వేదోక్త ఆశీర్వదిం చారు ఇచ్చారు. ఆలయ ఈఈ, రాజేష్, ఏఈఓ శ్రవణ్ పర్యవేక్షకులు శ్రీకాంత్ లడ్డు ప్రసాదం అందజేశారు.

## పద్మశాలి సంఘం కార్యవర్గం ఎంపిక

**సూర్య, హుజురాబాద్ రూరల్**

హుజురాబాద్ మండలం పెద్దపాపయ్యపల్లి గ్రామ పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం ఆదివారం ఎంపికైంది. అధ్యక్షుడిగా సుంకెనపల్లి శ్రీనివాస్, ఉపాధ్య క్షులుగా తలకొక్కుల శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి తలకొక్కుల రమేష్,సహాయ కార్యదర్శిగా జడల మోహన్ కుమార్, కోశాధికారిగా రాజుకుమార్‌లు ఎంపికై నట్లు పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు వేముల యాదగిరి ఈ కార్యక్రమం లో పద్మశాలి సంఘం నాయకులు సబ్బని రాజేందర్, ఆడెపు శ్రీనివాస్ మాణిక్యం హరి ప్రసాదులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆల్ఫోర్స్‌లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని ఆల్ఫోర్స్ జీనియస్ స్కూల్ లో ఆదివారం యూకేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భం గా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ప్రాథమిక విద్య నుండి ప్రోత్సాహకరమైన వాతావరణంలో విద్యను అందిస్తే మంచి ఫలితాలు ఉంటాయని అన్నారు. విద్యార్థులను వివిధ పోటీలకు ఎంపిక చేసి వారిలో దాగిన ప్రతిభను వెలికి తీసి సమాజంలో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దవలసిన అవసరం ఎంతగానో ఉందన్నారు. విద్యార్థుల కు నాణ్యత విద్యను అందించడం ద్వారా వారికి పలు విషయాలలో పట్టు వస్తుందని, విషయాల పట్ల పరిజ్ఞానం పెంచుకోవడంతో వివిధ పోటి పరీ క్షలలో అగ్రగామిగా ఉంటారని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రద ర్శించినటువంటి పలు నాటికలు, నృత్యాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు, విద్యా ర్థులు పాల్గొన్నారు.

## గడ్డి మందు తాగి మహిళ ఆత్మహత్య

**సూర్య, వీణవంక**

ఈనెల 11వ తేదీన వీణవంక మండలం కోర్కల్ గ్రామానికి చెందిన అంబా ల కాంతమ్మ (59) భర్త పోషయ్య గత కొంత కాలంగా కడుపు నొప్పితో బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది గడ్డి మందు తాగింది. చికిత్స పొందు తూ ఆదివారం హన్మకొండలోని కాకతీయ కిడ్నీ హాస్పిటల్‌లో చనిపోయింద ని మృతురాలి భర్త అంబాల పోషయ్య దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించడం జరిగిందని ఎస్ఐ తిరుపతి తెలిపారు.

## గట్టుభుత్కూర్ సీతారామచంద్రస్వామి రథోత్సవ వేడుకలు

**సూర్య గంగాధర**



గంగాధర మండలంలోని గట్టుభుత్కూర్ గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి రథోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా కనుల పండుగ వేద పండితులతో గ్రామ ప్రజలతో ఆదివారం నిర్వహించారు ఈ కార్యక్ర మానికి ఆ గ్రామ తాజా మాజీ సర్పంచ్ కంకణాల విజేందర్ రెడ్డి, మాజీ ఉపాధ్యక్షులు కంకణాల రాజగోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ రోమాల రమేష్, శాఖ జిల్లా మచ్చ శాఖ అధ్యక్షులు గంగాధర కనకయ్య, రెడ్డి సంఘం అధ్యక్షులు కంకణాల మల్లారెడ్డి, కంకణాల సత్యనారాయణ రెడ్డి,మల్కాపురం రాజేశం గౌడ్, యువకుడు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతులు పండించిన పంటలకు మద్దతు ధర ఇస్తూ కొనుగోలు చేస్తాం

**- వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**


**సూర్య మేడిపల్లి/భీమారం**



మండలంలోని వల్లంపల్లి, మాన్నెగూడెం, ఈదులలింగం పేట్ గ్రామాలలో ఐ కె పి ఆద్వర్యం లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం రోజు వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. కట్ల కుంట, వల్లంపల్లి, దమ్మన్నపేట్, మన్నె గూడెం, లింగంపేట,దేశాయిపేట గ్రామాలలో 1కోటి 89లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆది మాట్లాడుతూ రైతులు పండించిన పంటకు మద్దతు ధర ఇస్తూ కొనుగోలు చేస్తాం అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా తల్లులను కోటీశ్వరులు చెయ్యాలనే ఉద్దేశంతో రాష్ట్ర వ్యాప్తం గా 50శాతం కొనుగోలు కేంద్రాలను మహిళలకు కేటాయించారని అన్నా రు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఏటువంటి ఇబ్బందులు కలుగకుండా నిర్వాహకులు చూడాలని సరియైన తర్పిన్ కవర్లు,గన్ని సంచులు అందు బాటులో ఉంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో నీరజ,ఏపిఎం అశోక్,ఆర్ ఐ రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్,మేడిపల్లి, బీమారం రెండు మండలాల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ లు ఏనుగు రమేష్ రెడ్డి,సింగిరెడ్డి నరేష్ రెడ్డి లు,ప్రధాన కార్య దర్శి చేపూరీ నాగరాజు,వైస్ ప్రెసిడెంట్ మార్గం నర్సారెడ్డి, యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ ఉమ్మడి రవి,వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం జలంధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బలగం రాజేష్,జనరల్ కార్యదర్శి ధనుశెట్టి రాజన్న, సీనియర్ నాయకులు,కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ స్పీకర్ వర్ధంతి వేడుకలు

**సూర్య చందుర్తి**



చందుర్తి మండ లం రామన్నపేట గ్రామంలో ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస ఆదేశానుసారం స్థానిక మాజీ సర్పంచ్ భీమరాజు కళ్యాణి కనకరాజు ఆధ్వ ర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ స్వర్గీయ శ్రీపాదరావు వర్ధంతి వేడుకలను ఆదివారం రోజున గ్రామ కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా మాజీ స్పీకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉపసర్పం చులు కిషన్, తిప్పని నారాయణ, నాయకులు బీమారాజ్ ఆనందం, బూమ య్య, తిప్పని నర్సయ్య, బుచ్చయ్య, పత్తిపాక రాజయ్య, రాజేష్, శంకర్, జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాంతీయ ఆసుపత్రిలో ఇద్దరికి మోకీలు మార్పిడి ఆపరేషన్లు

**సూర్య, వేములవాడ**



వేములవాడ ప్రాంతీయ ఆసు పత్రిలో ఆదివారం ఇద్దరికి మోకీలు మార్పిడి ఆపరేషన్లు చేశారు. ఇప్పటి వరకు రికార్డు స్థాయిలో42 మోకీలు మార్పిడి ఆపరేషన్లు జరిగాయని ఆసుపత్రి సూపరిం డెంట్ డాక్టర్ పెంచలయ్య తెలి యజేశారు. ఆపరేషన్లు నిర్వహించిన డాక్టర్లు అనిల్, శశికాంత్, మత్తు వైద్యులు డా.తిరుపతి, ఇతర సిబ్బందిలను సూపరిండెంట్ డాక్టర్ పెంచలయ్య అభినందించారు.

## శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి నాటక ప్రదర్శనను విజయవంతం చేయాలి

**సూర్య చందుర్తి.**


చందుర్తి మండల కేంద్రంలో స్థానిక గచ్చుబాయ్ వద్ద సాధు సజ్జన మండలి చందుర్తి ఆధ్వర్యంలో కళాకారులు రేపటి రోజు నిర్వహించే శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి నాటక ప్రదర్శనలో గ్రామ ప్రజలు గ్రామ పరిసర ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వీక్షించి కార్యక్రమం విజయవంతం చేయాలని సాధు సజ్జన మండలి సభ్యులు పత్రిక ముఖంగా తెలిపారు.

# కేటీఆర్ నీఅహంకార మాటలు మానుకో

**- మీపార్టీకి బీసీబిడ్డనో, దళితబిడ్డనో అధ్యక్షుడిని చేయగలరా?**

**- ప్రజాపాలన చూసి ఓర్వలేక బురుదజల్లే ప్రయత్నం - సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

సూర్య కరీంనగర్ ప్రతినిధి



బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అహంకార పూరిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మండిపడ్డారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ రజితోత్సవ సభ సన్నాహక సమావేశాల పేరుతో కాంగ్రెస్ పార్టీ పై మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై, మా పిసిసి అధ్యక్షుడిపై అహంకారంగా మాట్లాడు తున్న కేటీఆర్ కాంగ్రెస్ పార్టీ యొక్క గొప్పతనాన్ని చూసి నేర్చుకోవాలని హితవు పలికారు.ఏఐసిసి అధ్యక్షుడిగా మల్లికార్జున ఖర్గేను ఓటు ద్వారా ఎన్నుకున్నామని పిసిసి అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్‌ను నియమించుకున్నామని బిఆర్ఎస్‌లో అధ్యక్షుడు కార్యనిర్వాహక అధ్యక్షుడు తండ్రి కొడుకులే అని నిన్న మీడియా సమావేశంలో ఒకవైపు కొప్పుల ఈశ్వర్ ఇంకొక వైపు గంగుల కమలాకర్ కూర్చున్నారని వారిలో ఒక్కరికైనా అధ్యక్ష లేదా కార్యనిర్వాక అధ్యక్ష పదవి ఇవ్వచ్చుగదా అని నరేందర్ రెడ్డి అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో ఒక్క పిల్లర్‌కు చిన్న పర్రె మాత్రమే వచ్చిందని సమర్థించుకోవడానికి సిగ్గనిపిస్తాలేదా అని నరేందర్ రెడ్డి ప్రశ్నించారు. అది ఏ విధంగా క్రుంగింది ఎన్ని పిల్లర్లు పగిలినయో ప్రజలందరికీ తెలుసన్నారు.మూసి రివర్ ను పదకొండు వందల కోట్లతో శుద్ధి చేయొచ్చు అని అనడం విడ్డూరంగా ఉందన్నారు. కేటీఆర్ అహంకార మాటలు మానుకోకపోతే బుద్ధి చెప్పే రోజు వస్తుందని నరేందర్ రెడ్డి హెచ్చరించారు.ఈ విలేకరుల సమావేశంలో శ్రవణ్ నాయక్,దన్న సింగ్,రవీందర్ గౌడ్,కుర్ర పోచయ్య, తమ్మడి ఎజ్రా,మాసుం ఖాన్, మహమ్మద్ భారీ, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో గ్రామ రక్షక దళాలు ఏర్పాటు చేసుకోవాలి

**- మానకొండూరు సిఐ లక్ష్మీనారాయణ**

సూర్య,మానకొండూరు



మండలంలో పలుచోట్ల దొంగతనాలకు పాల్పడుతూ సంచరిస్తున్న వారిని ఎదుర్కొని పోలీసులకు అప్పగించడానికి గ్రామాల్లో గ్రామ రక్షక దళాలు ఏర్పాటు చేసుకోవాలని మానకొండూరు సిఐ లక్ష్మీనారాయణ అన్నారు. మండలంలో జరుగుతున్న దొంగతనాలను ఎలా అరికట్టాలో మండలంలోని అన్నారం గ్రామంలో ఆదివారం గ్రామ యువకులకు ఆయన వివరించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వేసవి కాలంలో దొంగతనాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. దాన్ని నివారించడానికి గ్రామంలో సుమారు పదిమంది యువకులతో రాత్రి 12 గంటల నుండి మూడు గంటల వరకు ముగ్గురు లేక నలుగురితో గస్తీ నిర్వహించాలని ఆయన తెలిపారు. గ్రామ రక్షకన దళంగా చేయడానికి సిద్ధంగా ఉన్న యువకులు స్థానిక పోలీసులకు తెలియజేస్తే వారి పేర్లు నమోదు చేసుకొని ఐడి కార్డ్, టార్చ్ లైట్, లాటిలు, అందజేస్తామని సిఐ తెలిపారు.ఇళ్లలోకి చొరబడి దోపిడీలు చేసే ముఠాతో మండల ప్రజలు ఎల్లవేళల అప్రమత్తంగా ఉండాలని ఎస్సై యువకులకు సూచించారు. నివాస ప్రాంతాల్లో, గ్రామాల్లో గుర్తు తెలియని కొత్త వ్యక్తులు, అనుమానితులు ఏ వేషధారణలో ఉన్నా వేంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందిచాలని కోరారు. యువకులంతా గ్రామ రక్షక దళాలు ఏర్పాటై ఆయా గ్రామాల్లో రాత్రులు గస్తీ నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అన్నారం గ్రామ పోలీసు అధికారి రమణయ్య గ్రామ యువకులు ప్రజలు తదితరులు ఉన్నారు.

## ఘనంగా మాజీ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాదరావు వర్ధంతి వేడుకలు

సూర్య కరీంనగర్



దివంగత మాజీ శాసనసభ స్పీకర్ శ్రీ దుద్దిల్ల శ్రీపాద రావు వర్ధంతి వేడుకలు జిల్లా కాంగ్రెస్ కార్యాలయంతో పాటు నగరంలోని శ్రీపాద రావు విగ్రహం వద్ద ఘనంగా జరిగినాయి. మొదట జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన శ్రీపాదరావు చిత్రపటానికి, నగరంలోని శ్రీపాద రావు విగ్రహానికి జిల్లా కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు కటకం మృత్యుంజయం, నగర కాంగ్రెస్ అధ్యక్షులు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కరీంనగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ పురుమల్ల శ్రీనివాస్ పీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్ మాజీ శాసనసభ్యులు ఆరెపల్లి మోహన్‌తో పాటు పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు.ఈ కార్యక్రమాలలో నాయకులు ఎండి తాజ్, బానోతు శ్రావణ్ నాయక్, కొరివి అరుణ్ కుమార్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి ,మల్లికార్జున రాజేందర్, ఆకుల నరస య్య, కోడూరి రవీందర్ గౌడ్, ముల్కల ప్రవీణ్, కామ్రెడ్డి రాంరెడ్డి, కర్ర రాజశేఖర్,కమరుద్దీన్,దన్నా సింగ్, బషీరుద్దీన్, మాసూమ్, కుర్ర పోచ య్య, హస్తపురం తిరుమల,సుదర్శన్, హస్త పురం రమేష్, బత్తుల రాజకుమార్, వంగల విద్యాసాగర్,నాగుల సతీష్, కల్వల రామచందర్, లాయిక్, మాదాసు శ్రీనివాస్,చింతల కిషన్,మూల జయపాల్, దండి రవీందర్, అబ్దుల్ బారి,గాలి అనిల్, జ్యోతి రెడ్డి, ములకల కవిత యెనా,నెల్లి నరేష్, షబానా మహమ్మద్, జీడి రమేష్, రాచర్ల పద్మ, సికిందర్,యనమల మంజుల, గంగుల దిలీప్,పెద్ది గారి తిరుపతి, కుంభాల రాజకుమార్, ఎజ్రా, కొల గాని అనిల్,కరీం,ఇమామ్, లక్కిరెడ్డి కిరణ్, జీలకర్ర రమేష్, కట్టెకోల ప్రభాకర్,స్వప్న శ్రీ, పర్వత మల్లేశం, శ్రీరాముల రమేష్,ఇమ్రాన్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## మాభూమి రథయాత్రను జయప్రదం చేయండి

సూర్య, హుజురాబాద్

ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహారాజ్ ఈనెల 14వ తేది నుండి ఆదిలాబాద్ నుండి ప్రారంభించే రథయాత్రని జయప్రదం చేయాలని ధర్మసమాజ్ పార్టీ మండల అధ్యక్షులు మంద రాజు అన్నారు. రథయాత్ర విజయవంతం కోసం ప్రతి గ్రామం నుండి కార్యకర్తలు తరలి వెళ్లాలని ఆయన కోరారు. రథయాత్ర బిసి,ఎస్సీ,ఎస్టీలను చైతన్యవంతం చేస్తుం దని అన్నారు. రాజకీయ పార్టీలకతీతంగా అందరూ మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు.

## చలో హైద్రాబాద్ ట్యాంక్ బండ్‌కు తరలివెళ్లిన నాయకులు

సూర్య కరీంనగర్ టౌన్



చలో హైద్రాబాద్ ట్యాంక్ బండ్ వక్ఫ్ సవరణ బిల్ ఆమెన్ మెంట్ బిల్ బీజేపీ సెంట్రల్ గవర్నమె ంట్ లోక్‌సభ రాజ్యసభలో పాస్ చేయడానికి నిరసనగా జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ చైర్మన్ మొహమ్మద్ తాజోద్దీన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు ర్యాలీగా హైదరాబాద్ వెళ్లడం జరిగింది. హైదరా బాద్ ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి మిలీనియం మార్చ్ కార్యక్రమం పాల్గొనడం జరుగుతుంది. ఈ కార్యమానికి వెళ్లినా వారిలో జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ చైర్మన్ మొహమ్మద్ తాజోద్దీన్, పెద్దపల్లి జిల్లా చైర్మన్ అక్బర్ అలీ, జగిత్యాల జిల్లా చైర్మన్ ఎండీ మన్సూర్, మైనారిటీ కాంగ్రెస్ నాయకులు నేహాల్ అహ్మద్, లేయిాక్ ఖాద్రీ, ఖమరోద్దీన్ అజీం, కె రాజ్ కుమార్, ఎండీ జమీలోద్దీన్, ఎండీ బషీర్ అబ్దుల్, బారీ మహమ్మద్, మహేబూబ్ ఉర్ రహేమాన్, మొహమ్మద్ ఆసిఫోద్దీన్ సలీం ఉన్నారు.

## నేషనల్ పోలీస్ మీట్‌కు ఎంపికైన ఆకుల స్వప్న

సూర్య జమ్మికుంట



కేరళలోని కొచ్చి పట్టణంలో జరుగుతున్న ఆల్ ఇండియా పోలీస్ టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్‌కు జమ్మికుంట పట్టణం మోత్కుల గూడానికి చెందిన ఆకుల స్వప్న ఎంపికైంది. ఈనెల 11 నుండి 15 వరకు జరుగుతున్న ఈ పోటీలలో టేబుల్ టెన్నిస్ విభాగంలో తెలంగాణ రాష్ట్రం తరఫున వెళ్తున్న క్రీడాబృంద సభ్యురాలిగా పాల్గొంటున్నది. కరీం నగర్ కమిషనరేట్ పరిధిలో మహిళా పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న ఆకుల స్వప్న గతంలో రాష్ట్రస్థాయిలో జరిగిన పోలీస్ క్రీడల్లో పథకాలు సాధించి జాతీయ పోటీలకు ఎంపికైంది. ఆకుల స్వప్న ఎంపిక పట్ల పలువురు మోత్కూలగూడెం గ్రామస్తులు, క్రీడాకారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

సూర్య, వీణవంక



వీణవంక మండలం చల్లూరు జడ్పీఎస్ఎస్ పాఠశాలలో 1995-1996 సంవత్సరంలో ఎస్.ఎస్.సి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం అపూర్వ, ఆత్మీయ సమ్మేళనాన్ని జరుపుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను పూలమాల వేసి, శాలువా కప్పి విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో పూర్వ విద్యార్థులు ఆనాటి తీపి జ్ఞాపకాలను, గురువులు నేర్పిన క్రమశిక్షణను గుర్తుకు తెచ్చుకొని, స్నేహితులతో పంచుకున్నారు. విద్యార్థి దశలో ఉపాధ్యాయుడు తన జ్ఞానాన్ని పంచడంతోనే, మనం ఈ రోజు ఇంతటి విజ్ఞాన వంతులమయ్యామని, ఆనాటి గురువులకు పాదాభివందనాలు అంటూ, గురువులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. పూర్వ విద్యార్థులు తమ జీవితంలో జరిగిన సంఘటనలను స్నేహితులతో పంచుకున్నారు. కష్టసుఖాలలో తమ కోసం సహాయపడేవారు స్నేహితులని కొనియాడారు. అనంతరం సంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గురువులు మధన్ మోహన్ రావు, రాజి రెడ్డి, రామ్ కుమార్, సుధాకర్, కాశి విశ్వనాథ్, వెంకటేశ్వర్లు, శాంత కుమార్ సింగ్, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎలుగుబంటి దాడిలో యువకునికి గాయాలు

సూర్య, హుజురాబాద్ రూరల్



హుజురాబాద్ మండలం కాట్రపల్లి గ్రామంలో ఆదివారం తెల్లవారుజామున బాణాల హరీష్ అనే యువకుడిని ఎలుగుబంటి దాడి చేసి గాయపరిచింది. ఆదివారం బహిర్భూమికి వెళుతున్న హరీష్ గ్రామ శివారులో ఎలుగుబంటిని చూసి తప్పించుకోవడానికి ప్రయత్నించిన అది దాడి చేయడంతో స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. వెంటనే అతడిని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించారు. కాగా గత కొన్ని రోజుల నుండి ఎలుగుబంటి గ్రామ శివారులో కనపడుతుందని అటవీ అధికారులకు తెలియజేసిన స్పందించడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. వెంటనే అటవీశాఖ అధికారులు స్పందించి ఎలుగుబంటిని బంధించి ప్రజలను దాని నుండి కాపాడాలని కోరుతున్నారు.

## విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఎదగడం ఉపాధ్యాయులకు గర్వకారణం

**- సురభి కాన్వెంట్ హైస్కూల్ ఆత్మీయ సమ్మేళనం**

సూర్య గంగాధర



విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉండడం గర్వాంగా ఉందని పాఠశాల కారస్పాండెంట్ సిచ్. వీరేశం అన్నారు. గంగాధర మధురనగర్ ఎక్స్ రోడ్డులోని సురభి కాన్వెంట్లో హై స్కూల్‌లో 2012-13 విద్యా సంవత్సరంలో చదివిన విద్యార్థులు ఆదివారం అదే పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఈసందర్భంగా పూర్వ విద్యార్థులు కలుసుకుకొని ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకున్నారు. ఆనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. అప్పటి ఉపాధ్యాయులను సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. 12 ఏళ్ళ తరువాత కూడా ఉపాధ్యాయులను గుర్తుంచుకుని సత్కరించడం ఎంతో సంతోషం కలిగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చిప్ప వీర నర్సయ్య, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు శ్రీనివాస్, సంతోష్ కుమార్, రమేష్, రాములు, ఉమ, భాగ్యలక్ష్మి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

**- 2 తులాల మంగళసూత్రం చోరి**

సూర్య, చొప్పదండి



చొప్పదండి పట్టణంలోని బిసి కాలనీకి చెందిన గాజుల కనకలక్ష్మి (55) అనే మహిళ అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది.కాగా గుర్తు తెలియని వ్యక్తులు ఆమెను చంపి మేడలో ఉన్న 2తులాల మంగళసూత్రం ఎత్తుకెళ్లినట్లు అనుమానాలు వ్యక్తం అవుతు న్నాయి.మృతురాలి కూతురు నెల్లి నాగమణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మామిడాల సురేందర్ తెలిపారు.

# అంబేద్కర్ దేహాన్ని తరలించేందుకు పైసలడిగిన నీచ చరిత్ర కాంగ్రెస్‌దే

## - అంబేద్కర్ చరిత్రను తగ్గించేందుకు అనేక కుట్రలు చేసింది
## - భారతరత్న ఇవ్వకుండా అవమానించిన చరిత్ర డూప్లికేట్ గాంధీ కుటుంబానిదే
## - అంబేద్కర్ ఆశయాలను అమలు చేస్తున్న పార్టీ బీజేపీ
## - కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

అణగారిన వర్గాల్లో వెలుగులు నింపడంతోపాటు ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా ఫరిఢవిల్లేలా రాజ్యాంగాన్ని రచించిన భారత అంబేద్కర్ ను అడుగడుగున అవమానించిన చమైన చరిత్ర కాంగ్రెస్ దేనని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. అంబేద్కర్ అంత్యక్రియలు ఢిల్లీలో జరగనీయకుండా ముంబయికి తరలించిన కాంగ్రెస్ పార్టీ... ఆ తరలింపుకయ్యే విమాన ఛార్జీలు చెల్లించాలంటూ అంబేద్కర్ సతీమణికి బిల్లులు పంపిన నీచాతినీచమైన చరిత్ర కాంగ్రెస్ దేనని విమర్శించారు. అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఆదివారం కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియం వద్దకు వచ్చారు. అంబేద్కర్ చిత్రపటాలు, కాషాయ జెండాలతో కార్యకర్తలు నిర్వహించిన బైక్ ర్యాలీలో బండి సంజయ్ పాల్గొన్నారు.



డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని మంచి నీళ్లతో శుద్ధి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నాం. అందులో భాగంగా అంబేద్కర్ విగ్రహాలను శుద్ధి చేయడమే అంబేద్కర్ గొప్ప చరిత్రను భావితరాలకు తెలియజేయడమే. మనలోని అజానాన్ని పారదోలి వెలుగులు నింపుకునేలా చేయడమే. ఆయన ఆశయాలను కొనసాగించడమే.

అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు. అంబేద్కర్ ఆశయాల సాధనకు బీజేపీ తూ.చ తప్పకుండా క్రుషి చేస్తున్న ప్రభుత్వం నరేంద్రమోదీదే... భావితరాలకు అంబేద్కర్ చరిత్ర తెలిసేలా పంచ తీర్థాలను ఏర్పాటు చేసింది. దళితుడైన రామ్ నాథ్ కోవింద్, ఆదివాసీ ముర్ముకు రాష్ట్రపతి పదవితో గౌరవించింది. 12 మంది దళితులకు, 27 మంది ఓబీసీలకు, 8 మంది మహిళలకు కేబినెట్ లో చోటు కల్పించింది. %చీజదీజ% (జాతీయ బీసీ కమిషన్) కు రాజ్యాంగ బద్ధత కల్పించింది. ఏటా 1.25 లక్షల మంది దళితులను పారిశ్రామికవేత్తలుగా మారుస్తోంది. బీజేపీ క్రుషితోనే అంబేద్కర్ కు భారతరత్న అవార్డుతో గౌరవమిచ్చింది. అంబేద్కర్ స్మారక స్టాంపు, బిల్లుల విడుదల. పార్లమెంటులో అంబేద్కర్ చిత్రపటం, సుప్రీంకోర్టు, న్యాయమంత్రిత్వ శాఖలో విగ్రహాల ఏర్పాటు చేసిన ఘనత బీజేపీదే. 2023లో నారీ శక్తి వందన్ బిల్లు (33% రిజర్వేషన్లు) ప్రవేశపెట్టడం... ఆర్టికల్



370 రద్దు చేయడం బీజేపీ ఘనతేనని అన్నారు. కానీ అంబేద్కర్ ను కాంగ్రెస్ పార్టీ అడుగడుగునా అవమానించింది. 1951లో హిందూకోడ్ బిల్లు, సామాజిక న్యాయ సాధికారత అంశాలపై అంబేద్కర్ అభిప్రాయాలను నెహ్రూ వ్యతిరేకిస్తే మనస్తాపానికి గురై న్యాయ శాఖ మంత్రి పదవికి అంబేద్కర్ రాజీనామా చేశారు. ఆ తరువాత 1952 ఎన్నికల్లో కమ్యూనిస్టులతో కలిసి, 1954 ఉప ఎన్నికల్లో స్వయంగా అభ్యర్థిని నిలబెట్టి అంబేద్కర్ ను ఓడించిన నీచమైన చరిత్ర కాంగ్రెస్ దే. అంతేగాకుండా అంబేద్కర్‌ను చరిత్రను తగ్గించే కుట్ర చేసింది. భారతరత్న ఇవ్వకుండా అవమానించింది. అంబేద్కర్‌ను ఓడించినోళ్లకు పద్మభూషణ్ ఇచ్చింది. ఆఖరికి అంబేద్కర్ అంత్యక్రియలు ఢిల్లీలో జరగనీయకుండా ముంబయికి తరలిస్తే...విమాన చార్జీలను చెల్లించాల్సిందిగా అంబేద్కర్ భార్యకు రశీదు పంపిన నీచాతినీచమైన చరిత్ర కాంగ్రెస్ దే అని అన్నారు.



# ఒకే కాన్పులో ముగ్గురు శిశువుల జననం

### - ముస్తాబాద్ మండలంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో గర్భిణీ డెలివరీ
### - తల్లి బిడ్డల ఆరోగ్యం క్షేమం

**సూర్య, ముస్తాబాద్**

ముస్తాబాద్ మండల కేంద్రంలోని ఓ మహిళకు రెండవ కాన్పులో ముగ్గురు శిశువులు జన్మించారని తిరుమల నర్సింగ్ హోమ్ డాక్టర్ ఎర్రవెల్లి అనురాధ చంద్రశేఖర రావు తెలిపారు. వివరాల్లోకి వెళితే..ముస్తాబాద్ మండలం చీకోడ్ గ్రామానికి చెందిన పొడెల్లి సృజన, మహేష్ దంపతులకు 2020లో వివాహమైంది. 2021లో తొలి కాన్పులో పాప జన్మించింది. ఆదివారం రెండు కాన్పులో ఒకేసారి ముగ్గురు శిశువులకు సృజన జన్మనిచ్చిందని తెలిపారు. ఇప్పుడు జన్మించిన వారిలో ఇద్దరు పాపలు, ఒక మగ శిశువులు ఉన్నారని,తల్లి బిడ్డలు క్షేమంగా ఉండడంతో.. అనంతరం హాస్పిటల్ సిబ్బందికి వారు కృతజ్ఞతలు తెలిపారు.హాస్పిటల్ లో ఇంతకుముందు కూడా ఒకే కాన్పులో ముగ్గురు పిల్లలు జన్మించడం జరిగింది అని..తల్లి బిడ్డలు క్షేమంగా ఉండటం చాలా సంతోషంగా ఉందని డాక్టర్ ఎర్రవల్లి అనురాధ చంద్రశేఖర రావు పేర్కొన్నారు. కాన్పుకు సంబంధించిన శాస్త్ర చికిత్సలో సహకరించిన డాక్టర్ టి స్రవంతి,టీ శ్రీకాంత్ లకు సృజన, మహేష్ దంపతులు కృతజ్ఞతలు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**సూర్య తిమ్మాపూర్/ కరీంనగర్ ప్రతినిధి**

తిమ్మాపూర్ మండలం అలుగునూర్ చౌరస్తా వద్ద కరీంనగర్ వైపు నుండి హైదరాబాద్ వైపునకు వెళ్ళుచున్న కంకర టిప్పర్ అదే గ్రామానికి చెందిన వేల్పుల లచ్చయ్య (49) తన మోటార్ సైకిల్ పై కరీంనగర్ వైపునకు వెళుచుండగా అతివేగముగా ద్వి చక్ర వాహనాన్నీ ఢీ కొట్టగా తీవ్ర గాయాలు అయినవి. చికిత్స నిమిత్తం కరీంనగర్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించాడు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ఎల్ఎండి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# సన్నవడ్లకు బోనస్ తో రైతుల్లో సంబురం

### - వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు
### - మంథని ఏఎంసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**సూర్య మంథని**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎక్కడా లేని విధంగా సన్నవడ్లకు రూ.500బోనస్ చెల్లించడంతో రైతుల్లో సంబురం నెలకొందని ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఆదివారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మంథని ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన మంథని ఏఎంసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, రైతును రాజుగా చూసేందుకు తమ ప్రభుత్వం రుణమాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్ లాంటి తదితర పథకాలను అమలు చేసి రైతుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపిందని అన్నారు. ఖరీఫ్ సీజన్ లో రైతులకు బోనస్ చెల్లింపు పూర్తి చేశామని, ఈమారు కూడా యధావిధిగా రైతులకు సన్న వడ్లకు బోనస్ అందించడం జరుగుతుందని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతుకు ఏ విధంగా భరోసా ఇచ్చామో పదేళ్ల తర్వాత కాంగ్రెస్ అధికారంలోకి వచ్చా క కూడా అదే భరోసాను రైతులకు ఇవ్వడం జరుగు తుందని అన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎక్కడా కూడా ఎలాంటి ఇబ్బంది కలగకుండా కొను గోలు కేంద్రాల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో క్వింటాళ్ కు 4కిలోల కోత విధించిందని, తమ కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యంలో గింజ కటింగ్ లేకుండా ధాన్యం డబ్బులు చెల్లింపు చేసి న్యాయం చేయడం



జరిగిందని అన్నారు. రైతులకు ధాన్యం అమ్ముకోవడంలో ఇబ్బంది కలగకుండా ఎక్కడ అవసరమైతే అక్కడ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని అన్నారు. మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతుల పక్షపాతి ప్రభుత్వమని అన్నారు. గత ఖరీఫ్ సీజన్ లో తమ సహకార సంఘం ద్వారా 3,69,823.60క్వింటాళ్ల వరి ధాన్యం కొనుగోల ుచేశామన్నారు. అనంతరం మంత్రిని చైర్మన్ శ్రీనివాస్ శాలువాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్య్ర కమంలో సంఘ ఉపాధ్యక్షుడు బెల్లంకొండ ప్రకాష్ రెడ్డి, డైరెక్టర్లు ఆకుల రాజబాబు, రావికంటి సతీష్ కుమార్, సిరిమూర్తి ఓదెలు,లెక్కల కిషన్ రెడ్డి, కొత్త శ్రీనివాస్, దాసరి లక్ష్మీ, ఉడుత మాధవి–పర్వతాల్ యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, టీజీఈఆర్సి సలహాదారు శశిభూషణ్ కాచే, మాజీ ఎంపిపి కొండ శంకర్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముస్కుల సురేందర్, రెడ్డి, సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ నరేష్, ఏఎంసి సెక్రటరీ సతీష్ కుమార్, సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, సంఘ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# హక్కుల సాధనతోపాటు బాధ్యతలు నెరవేర్చాలి

### - మానవ మేథస్సుకు పదును పెట్టాలి
### - విద్యార్థులకు చదువే ఆయుధం
### - సెమినార్ లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

హక్కుల సాధనతో పాటు దేశ పౌరులుగా బాధ్యతను కూడా నెరవేర్చాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మహనీయుల జయంతి ఉత్సవాల సందర్భంగా శాతవాహన యూనివర్సిటీలో సమగ్రాభివృద్ధికి సంక్షేమ పథకాలు అనే అంశం పై వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ దేశం కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుల స్ఫూర్తిని కొనసాగించాలని అన్నారు. అందుకు చదువు అననే ఆయుధాన్ని స్వీకరించాలని తెలిపారు. దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన మహనీయులంతా ఉన్నత విద్య అభ్యసించిన వారేనని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరికి హక్కులు గుర్తుంటాయని, ఆ హక్కుల సాధనకు పోరాడుతారని తెలిపారు. అదేవిధంగా దేశ పౌరుడుగా ప్రతి ఒక్కరూ తన బాధ్యతను కూడా నెరవేర్చాలని సూచించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్, మహాత్మ జ్యోతిబాపూలే ఉన్నత చదువులు అభ్యసించి దేశ అభివృద్ధికి పునాదులు వేశారని తెలిపారు. దేశంలో






నాటుకు పోయిన తరతరాల మూఢాచారాలను తొలగించారని అన్నారు. శాతవాహన యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులంతా మహనీయుల చరిత్రను తప్పక తెలుసుకోవాలన్నారు. విద్యార్థులు మార్గాలను భవిష్యత్తు తరాలు అనుసరిస్తాయని విషయం గుర్తుంచుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయి సెమినార్ కు సంబంధించిన పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ సెమినార్ లో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య రవికుమార్ జాస్తి, ఓ.ఎస్.డి డా. హరికాంత్, కన్వీనర్ డా.మనోహర్, ఎస్సీ ఎస్టీ సెల్ డైరెక్టర్ డాక్టర్ పద్మావతి, మైనారిటీ సెల్ సంచాలకులు డా.ఉమేరా తస్లీమ్, బీసీ సెల్ సంచాలకులు డాక్టర్ సరసిజా, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సూరేపల్లి సుజాత, సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ డా. జయంతి, పరీక్షల నియంత్రణ అధికారి అబ్రరూల్ బకి, ఆచార్య వరప్రసాద్, డా. రంగప్రసాద్, డా. శ్రీవాణి, డా. మునావర్, అధ్యాపకులు డా. జోసఫ్ డా. తిరుపతి, డా. విజయకుమార్, డా. రవికుమార్, డా. రాజు, డా. యశ్వంతరావు, డా. ప్రసాద్, హరికృష్ణ, నరసింహ చారి పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తుల గడువు తేదీని పొడిగించాలి

## -టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి విజ్ఞప్తి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

రాష్ట్రంలోని నిరుద్యోగ యువత సంక్షేమం కోసం సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తుల గడువు తేదీని ఈ నెలాఖరు వరకు పొడగించాలని టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి, లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని లక్షలాది నిరుద్యోగ యువతకు నైపుణ్య అభివృద్ధి, ఉపాధి అవకాశాల ద్వారా సాధికారత కల్పించే ఒదుకు రూపుదిద్దిన ఈ పథకం యువజన సంక్షేమానికి మార్గదర్శకంగా ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ యువతకు స్వయం ఉపాధి కోసం రూ. 8 వేల కోట్లతో చేపట్టిన ఈ పథకం యొక్క దరఖాస్తు గడువు ఈనెల 14వ తేదితో ముగియనుందనీ, దరఖాస్తుల కోసం ఏర్పాటు చేసిన సర్వర్ సాంకేతిక సమస్యలతో మొరాయించడం కారణంగా లక్షల సంఖ్యలో ధ్రువీకరణ పత్రాలు సకాలంలో అందకుండా తహసీల్దార్ కార్యాలయాల్లో పెండింగ్ లో ఉన్నాయనీ, ఈకారణంగా దరఖాస్తులను నిరుద్యోగ యువత సకాలంలో చేసుకోలేక పోయిందని తెలిపారు. కావున రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువత భవిష్యత్తు, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తుల గడువు తేదీని ఈ నెలాఖరు వరకు పొడగించాలని టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి, లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



## భారత రత్న జయంతి వేడుకలను విజయవంతం చేయండి

**సూర్య - కథలాపూర్**



నేడు నిర్వహించనున్న భారత రత్న డా: బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని పూలే అంబేద్కర్ జ్ఞాన వేదిక ఫౌండర్ మారంపల్లి రవీందర్ కోరారు. మండల కేంద్రంలో ఆదివారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని ఉదయం 10 గంటలకు మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మేధావులు, ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు తరలిరావాలని అన్నారు.మండల ఈ కార్యక్రమంలోమాదిగ మండల అంబేద్కర్ సంఘం%శీ% అధ్యక్షుడు కలిగోట రాజం, దళిత నాయకులు కాశవత్తుల లక్ష్మీరాజం, బాలయ్య,బాలే నీలకంఠం, చిట్యాల రాజేష్, పో దేటి అర్జున్, వినోద్ ,రాములు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## జయ బాబు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పాద యాత్ర

**సూర్య కోరుట్ల రూరల్**




మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పైడిమడుగు గ్రామంలో కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగారావు, కృష్ణారావు, ఆదేశాల మేరకుజై బాపు, జై భీమ్,జై సంవిధాన్, పాదయాత్ర వీధుల గుండానిర్వహిం చారు ఈ కార్యక్రమం లో మండలం అధ్యక్షుడు కొంతం రాజం,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెరుమల సత్యనారాయణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్, కోరుట్ల మండల కిసాన్ సెల్ బొల్లె నర్సయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గంగనర్సయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పుల్లూరు వెంకటేష్ గౌడ్, గ్రామ అధ్యక్షుడు మరిపెల్లి జనార్దన్, ఉపాధ్యక్షులు దుంపల అశోక్ ,యూత్ అధ్యక్షుడు మ్యాకల రాకేష్, శ్రీనివాస్, ఆసిరెడ్డి రాజేశం, దొమ్మాటి నరేందర్ గౌడ్, పెద్ది సత్యం రెడ్డి, గాజర్ల కిష్టా గౌడ్, సురేష్, మోహన్ రెడ్డి, ప్రకాష్ ,నరాల రాజశేఖర్, రాము గౌడ్, లక్ష్మీనారాయణ, అక్షయ్ ,తిరుపతి గౌడ్, జగదీశ్వర్ రెడ్డి, హనుమండ్లు, సాదిక్, బిలాల్ గంగాధర్, వినయ్, లక్ష్మణ్, నరేష్, రాజేష్, సందీప్, రంజిత్, మహేష్, అదీబ్, గ్రామ ప్రజలు కార్యకర్తలు తో పాల్గొని పాదయాత్ర నిర్వహించి అనంతరం ప్రతిజ్ఞ చేశారు, ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధితునికి సుజీత్ రావు పరామర్శ

**సూర్య మెట్‌పల్లి**



రైస్ మిల్లులో అగ్ని ప్రమాదం జరిగి నష్టపోయిన గంగారెడ్డిని ఆదివారం టీపీసీసీ డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజిత్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ లు కలిసి పరామర్శించారు. అగ్ని ప్రమాదానికి గురైన మండలంలోని కొండ్రికర్ల గ్రామ శివారులోని మహాలక్ష్మి రైస్ మిల్లును సందర్శించి ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. వారి వెంట రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ జాయింట్ కో ఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోద్దీన్ పాషా, కాంగ్రెస్ రాష్ట్ర సేవాదళ్ ప్రధాన కార్యదర్శి అందె మారుతీ, టీపీసీసీ సోషల్ మీడియా కో కన్వీనర్ కట్ట మనోజ్, వెంకటగిరి, కల్లెడ గంగాధర్,యండి జాఫర్,బైండ్ల శ్రీకాంత్,కోరే రాజ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## పేదింటి ఆడబిడ్డకు పుస్తె మట్టెలు అందజేత

**సూర్య మెట్‌పల్లి**



మండలంలోని మేడిపల్లి గ్రామానికి చెందిన పాలెపు లక్ష్మీ నరసయ్య కుమార్తె భాగ్యశ్రీ వివాహం సందర్భంగా వారి కుటుంబ ఆర్థిక పరిస్థితులను తెలుసుకున్న పట్టణానికి చెందిన ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ఆదివారం భాగ్యశ్రీ కి పట్టుచీర, పుస్తె మట్టెలు అందజేశారు. ఆపదలో అండగా ఉంటూ వివిధ రూపాలలో పేద ప్రజలకు సేవ చేస్తున్న ట్రస్ట్ సభ్యులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు సురిగి శ్రీనివాస్ గౌడ్, గ్రామ మాజీ సర్పంచ్ తిరుపతి రెడ్డి, పింజారి హరీష్, వేణు రావు, దీపక్, సన్నీ, రాహుల్, రవి తేజ, తదితరులు పాల్గొన్నారు.

## బంగారు పతకం సాధించిన కోనాపూర్ వాసి

**సూర్య సారంగాపూర్**



సారంగాపూర్ మండలంలోని కోనాపూర్ గ్రామానికి చెందిన గుగులోతు మానస అనే విద్యార్థిని ఎంబిబిఎస్ గైనకాలజిస్ట్ విభాగంలో బంగారు పతకం సాధించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కోనాపూర్ గ్రామానికి చెందిన గుగులోత్ భాస్కర్ నాయక్ అరుణ దంపతుల కూతురు మానస 2019 సంవత్సరంలో హైదరాబాదు నగరంలోని గాంధీ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ సీట్ సాధించి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించింది . ఎంబీబీఎస్ గ్రాడ్యుయేషన్ డే లో భాగంగా ఆదివారం గాంధీ మెడికల్ కాలేజీలో గుగులోతు మానస అనే వైద్య విద్యార్థినికి కళాశాల నిర్వాహకులు బంగారు పతకం అందించి అభినం దించారు. ఈ సందర్భంగా మానస తల్లిదండ్రులు భాస్కర్ నాయక్ అరుణలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గుడ్ల మానస ను టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తేల్ రాజు అభినందించారు.

## శ్రీపాదరావు సేవలు చిరస్మరణీయం మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్

**సూర్య మెట్‌పల్లి:**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు సేవలు చిరస్మరణీయమని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ అన్నారు. ఆదివారం ఆయన వర్ధంతి సందర్భంగా పట్టణంలోని టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు నివాసంలో శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ సెల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఖుతుబోద్దీన్ పాషా,రాష్ట్ర సేవాదళ్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అందె మారుతీ,జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్,వెంకటగిరి,యండి జఫర్,బైండ్ల శ్రీకాంత్, కోరే రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఆర్ఐ అడ్వయిజర్ కమిటీ నియామకం హర్షనీయం

**సూర్య మెట్‌పల్లి**



గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం ఎన్నారై కమిటీ ఏర్పాటు చేస్తామని చెప్పిన ఏడాదిలో సిఎం రేవంత్ రెడ్డి తను ఇచ్చిన మాటను నెరవేర్చడం ఎంతో హర్షనీయమని సుఖీభవ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకుడు బొక్కెనపల్లి నాగరాజ్ అన్నారు. ఆదివారం మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్నప్పటి నుండి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా, ఎంతోమంది ముఖ్యమంత్రులు మారారు. ఐనప్పటికీ, గల్ఫ్ బాధితులను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. తెలంగాణాలో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఏడాదిలో గల్ఫ్ కార్మికుల కోసం ఎన్నారై అడ్వయిజర్ కమిటీని నియమిస్తానని,ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నెరవేర్చడం ఎంతో ఆనందదాయకమన్నారు.ఈ కమిటీ ఏర్పడడం వల్ల గల్ఫ్ బాధితులకు సరైన న్యాయం జరుగుతుందని. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి రెవెన్యూ డివిజన్ సాధన కమిటీ నాయకులు నాంపల్లి గట్టయ్య, దొంతుల చిన్నయ్య, గల్ఫ్ రిటన్స్ గుండోజి రామకిషన్, రాజోజి రాజేశ్ పాల్గొన్నారు.

## వృద్ధులకు ఉచితంగా రక్త పరీక్షలు

**సూర్య కోరుట్ల టౌన్**



వృద్ధుల సంక్షేమ సంఘం కోరుట్ల వారి ఆధ్వర్యంలో,ప్రసాద్ డయాగ్నొస్టిక్ సెంటర్ కోరుట్ల వారి సౌజన్యంతో 60 సంవత్సరాల వయసు నిండిన వయోవృద్ధులకు ఉచితంగా రక్త నమూనాలు ఉచిత కేంద్రం ఏర్పాటు చేసి వారికి పరీక్షలు సి ప్రభాకర్ భవన్లో ఆదివారం రోజున నిర్వహించారు.72 మంది వృద్ధులకు ఈ రక్త నమూనా సౌకర్యంలో పాల్గొని సద్వినియోగం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో వృద్ధుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు చెన్న విశ్వనాథం,అధ్యక్షులు రాచకొండ పెద్ద దేవయ్య,ఉపాధ్యక్షులు శికారి గంగాధర్,ఎండి మౌలానా సత్తార్,చింతా భూమేశ్వర్,గోపం లక్ష్మీనారాయణ, కవి రచయిత రాస భూమయ్య,లాబ్ టెక్నీషియన్ వనమాల ప్రసాద్, సిబ్బంది, ఎన్నం రాధా,సుతారి రాములు తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షునికి సన్మానం

**సూర్య కోరుట్ల టౌన్**



ఇటీవల జరిగిన కోరుట్ల బార్ అసోసియేషన్ ఎన్నికల్లో అధ్యక్షునిగా గెలిచిన బైరి విజయ్ కుమార్ మరియు ఉపాధ్యక్షులు కస్తూరి రమేష్ లను ఘనంగా సన్మానించిన చిన్ననాటి మిత్రులు.ఈ సందర్భంగా మిత్రులు అందరు కలుసుకొని మిత్రులు అందరు అన్ని రంగాలలో మరిన్ని పదవులు పొందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో గుర్రాల ప్రవీణ్,వెలుమయి శ్రీనివాస్,పోతుగంటి శ్రీనివాస్,నాగరాజు,విజయ్,ఉస్మాన్ పాషా,ప్రదీప్,రతన్,రత్నాకర్ మిగతా మిత్రులు అందరు పాల్గొన్నారు

## తాటిపల్లిలో ఉచిత వైద్య శిబిరం

**సూర్య మల్యాల**



మల్యాల మండలం తాటిపల్లి గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం జగిత్యాల వాణి హాస్పిటల్ శ్రీరామ న్యూరో హాస్పిటల్ వారు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు ఈ సందర్భంగా రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రనయ్ రెడ్డి డాక్టర్ సంతోష్ కుమార్ డాక్టర్ స్వాతి విజయ్ కుమార్ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మొబైల్ షాప్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య రాజన్న సిరిసిల్ల**



సిరిసిల్ల పట్టణ మొబైల్ షాప్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు.స్థానిక వస్త్ర వ్యాపార సంఘ భవనంలో జరిగిన మొబైల్ షాప్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది. అసోసియేషన్ అధ్యక్షులుగా ఎస్ జీవన్,ఉపాధ్యక్షులుగా సయ్యద్ ఇమ్రాన్, ప్రధాన కార్యదర్శిగా రాపెల్లి రవి, కోశాధికారిగా దూస రాజు, కార్యదర్శిగా బూర నరేష్, కార్యనిర్వాహక కార్యదర్శిగా ఎంఏ జిషన్, ప్రచార కార్యదర్శిగా తడగొండ వేణు,మామిడాల సూరజ్ లు ఎన్నికయ్యారు. అసోసియేషన్ ప్రధాన సలహాదారుగా రచ్చ మధు, గౌరవ సలహాదారుగా టి విజయ్, కుమార్ లను నూతన పాలకవర్గం ఎన్నుకుంది. సిరిసిల్ల మొబైల్ షాప్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని సభ్యులు సన్మానించి,అభినందించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు ఎస్ జీవన్ మాట్లాడుతూ సిరిసిల్ల మొబైల్ షాప్ యజమానులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు అందరి సహకారంతో కృషి చేస్తానని వెల్లడించారు.

# జై భీమ్ జై బాపు జై సంవిధాన్ పాదయాత్ర

**సూర్య కోరుట్ల ప్రతినిధి**

ఏఐసిసి అత్యంత ప్రతిష్టాత్మకంగా దేశవ్యాప్తంగా తీసుకున్న జై భీమ్ జై బాపు జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు ఆదేశాల మేరకు కోరుట్ల మండల నాయకుల ఆధ్వర్యంలో జోగన్ పల్లి గ్రామంలో నిర్వహించిమారు. పాదయాత్ర కార్యక్రమంలో కొంతం రాజం మాట్లాడుతూ అహింసా పద్ధతిలో పోరాటం చేస్తూ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచి స్వాతంత్రం సిద్ధింపచేసిన మహాత్మా గాంధీతో పాటు ప్రజల స్వేచ్ఛ,సమానత్వం కోసం రాజ్యాంగం రచించిన డా,, బాబా సాహెబ్ అంబేద్కర్ లను బిజెపి ఆర్ఎస్ఎస్ అవమానపరుస్తున్నాయని మండిపడ్డారు..పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్ కు వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం అన్నారు.. మహనీయుల ఆశయాలను కాపాడటంతో పాటు ప్రజలకు స్వేచ్ఛను ప్రసాదించిన




రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు.. ఈ పాదయాత్ర ద్వారా రాజ్యాంగ గొప్పతనాన్ని ప్రజలకి తెలియజేయడంతో పాటు మహనీయులను స్మరించేందుకు వారు చేసిన సేవలను నేటి తరానికి తెలియజేయపరిచే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారుఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమట్ల సత్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజి రెడ్డి, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పుల్లూరి వెంకటేష్, బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం వెంకటేష్, కిషన్ సేల్ అధ్యక్షుడు బొల్లె నర్సయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు మంథని గంగ నర్సయ్య, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు పెంట ప్రణయ్. యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ ముక్కర రాజేష్. కోరుట్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రాల హరీష్. మార్కెట్ కమిటీ డైరెక్టర్ బలవంత్ రెడ్డి మండల సోషల్ మీడియా MD ఆధీప్. గ్రామ శాఖ అధ్యక్షులు బిట్కు సహదేవ్. పైడిమడుగు గ్రామ శాఖ అధ్యక్షులు. మద్రిపల్లి జనార్దన్.యూత్ మండల మాజీ ఉపాధ్యక్షులు సైదు గంగాధర్. మురళీధర్ రెడ్డి, నారాయణ రెడ్డి గౌతమ్ రెడ్డి, శ్రీహరి, రాజేశం అశోక్. నవీన్. రాహుల్. శంకర్.రాము. రవి.అంబేద్కర్. రాజేశం.వెంకటేష్. రాజశేఖర్.మహేందర్. సుమంత్. నర్సయ్య. నాగరాజు. నాయకులు, కార్యకర్తలు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అభివృద్ధికి పెద్ద పీట వేస్తున్న రేవంత్ ప్రభుత్వం

### - ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**సూర్య - కథలాపూర్**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అభివృద్ధికి పెద్ద పీట వేస్తుందని ప్రభుత్వ విప్, వేముల వాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండలంలోని బొమ్మెన గ్రామంలో ఇ జి ఎస్ పథకం కింద రూ: 20 లక్షలతో నిర్మిస్తున్న సి సి రోడ్లు, మురికి కాలువ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించి మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి రాష్ట్రంలో అనూహ్యంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. రైతులకు రుణ మాఫీ, సన్న వడ్ల కు రూ: 500 బోనస్, మహిళకు ఉచిత బస్ ప్రయాణం, సిలెండర్ కు రూ 500, పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఆనంతరం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీల విజేతలకు బహుమతుల ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పూంద్ర నారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగరాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అజీమ్, చెదలు సత్య నారాయణ, పిడుగు తిరుపతి రెడ్డి, అల్లూరి దేవారెడ్డి, కల్లెడ గంగాధర్, గోపిడి ధనంజయ రెడ్డి, వేగ్యారపు శ్రీహరి, జవ్వాజి చౌదరి,రాధ కృష్ణ,పంజాల సత్యనారాయణ, గుమ్లపూర్ తుక్కన్న, బాలే ఇస్తారు, నీలకంఠం, లావుద్య రాజేష్, న్యావనంది శేఖర్, లింగా రావు, వాకిటి రాజ రెడ్డి, గడ్డం రాజ రెడ్డి, పిడుగు జలపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పరితపించిన గొప్ప నాయకుడు శ్రీపాదరావు

### -రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని:**



నిస్వార్థంగా, నిరంతరం ప్రజా సంక్షేమం కోసం పరితపించిన గొప్ప నాయకుడు దివంగత మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు అని రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ అన్నారు. ఈ మేరకు ఆదివారం శ్రీపాదరావు 26వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా గల ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళి ఘటించారు. ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ కాకులు దూరని దండకారణ్యం, నదులు, వాగులు, కొండ కోనలలో కాలినడకన.. ఎండ్ల బండ్లపై గ్రామ గ్రామానికి వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేసిన గొప్ప ప్రజానాయకుడు శ్రీపాదరావు అని చెప్పుకొచ్చారు. శ్రీపాదరావు తన భద్రత విషయంలో ఏనాడు పట్టించుకోలేదని, నిత్యం ప్రజల మధ్య ఉంటూ సమయం వచ్చినప్పుడు అదే మట్టిలో కన్ను మూస్తానని తరచు తన సన్నిహితుల వద్ద ప్రస్తావించే వారిని గుర్తు చేశారు. ఓ కాంగ్రెస్ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించడానికి దట్టమైన అటవీ గ్రామం మహాదేవపూర్ మండలం అన్నారం కు 1999 ఏప్రిల్ 13న శ్రీపాదరావు అడవి మార్గం గుండా వెళ్ళగా నక్సలైట్లు శ్రీపాదరావు ప్రయాణిస్తున్న వాహనాన్ని అడ్డగించి మాట్లాడేది ఉంది అంటూ తీసుకువెళ్లి, ఆ తర్వాత కాల్చి చంపడం బాధాకరమైన ఘటన అని అన్నారు. మంథని నియోజకవర్గ ప్రజలకే కాకుండా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఆయన స్పీకర్ గా అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంకా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్, పట్టణ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్, తాజా మాజీ కార్పొరేటర్లు కొలిపాక సుజాత, మహంకాళి స్వామి, సీనియర్ నాయకులు పాతపల్లి ఎల్లయ్య, పెద్దెల్లి ప్రకాష్, కొప్పుల శంకర్ తదితరులతో పాటు ముఖ్య నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### - 20 ఏళ్లకు ఒక్కటైనా పూర్వ విద్యార్థులు

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలంలోని లింగన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004- 05 పదో తరగతి పూర్వ విద్యార్థులకు ఆదివారం పాఠశాల వేదికగా ఒక్కటై పూర్వ సమ్మేళనం నిర్వహించుకు న్నారు. పాఠశాలలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు అపూర్వ సమ్మేళన నిర్వహించుకున్నారు అనంతరం విద్య బుద్ధులను నేర్పిన గురువులను సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు

### - రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య కోనరావుపేట**



రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే విక్రయించుకొని మద్దతు ధర పొందాలని నిజామాబాదు మార్కెట్ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య అన్నారు.ఆదివారం మండలంలోని రామన్నపేట, కొలనూర్ కొనుగోలు కేంద్రాలను కొలనూర్ పాక్స్ చైర్మన్ సంకినేని రామ్మోహన్ రావు ప్రారంబి ంచగా,ధర్మారం లో కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ ఛైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైతులు పండిం చిన ధాన్యపు చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని తెలిపారు. ప్రభు త్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యాన్ని అమ్మాలని, దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు.రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వ ం పని చేస్తుందన్నారు. ఎలాంటి కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి గింజకు మద్దతు ధర చెల్లించి వడ్లను కొనుగోలు చేపిస్తామని అన్నారు. రైతులకు ఎక్కడ మోసం జరిగినా సహించేది లేదని హెచ్చరించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇలాంటి ఇబ్బంది లేకుండా మౌలిక వసతుల కల్పించాలని నిర్వాహకులకు సూచించారు. వర్షాలకు ధాన్యం తడవకుండా టార్పాలిన్ కవర్లు అందజేస్తామని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు వచ్చిన మా దృష్టి తీసుకురావాలని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, పాక్స్ వైస్ చైర్మన్ కాశవేణి మహేష్ యాదవ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, మార్కెట్ డైరెక్టర్లు వెంగలి వెంకన్న, శ్రీనివాస్ రెడ్డి, పాక్స్ డైరెక్టర్లు సత్యనారాయణ రావు, ఇప్ప రాములు, జవ్వాజి దేవయ్య, సాయి కిరణ్,మాజీ జడ్పీటీసీ గొట్టే రుక్మిణి, నాయకులు జగిడి బాపురెడ్డి,అతికం శ్రీనివాస్,నాగుల రాజు, కొమ్ము ఎల్లయ్య, నక్క హరీష్, అసరి అంజయ్య, శివరాత్రి శ్రీనివాస్, సదానందం, వినయ్ గౌడ్,, పాక్స్ సీఈవో గాజుల రాజేశం, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ యాత్రలో పాల్గొన్న జువ్వడి కృష్ణారావు

**సూర్య కోరుట్ల ప్రతినిధి**



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని అమలు పరచడంలో అంబేద్కర్ స్ఫూర్తికి పూర్తి విరుద్ధంగా ప్రవర్తిస్తుందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలోని ఐదవ 20వ వార్డులలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన పాదయాత్రలో పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ ఐదవ వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ వెంకటస్వామి 20 వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ చిట్యాల లక్ష్మీనారాయణ మ్యాకల నర్సయ్య నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి ఏ ఆర్ అక్బర్ వాసం అజయ్ నేము రి భూమయ్య నజ్జు రియాజ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వార్డులోని మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## రోళ్ల వాగు ప్రాజెక్టుకు 153 కోట్లు నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు

**సూర్య సారంగాపూర్**



బీర్పూర్ మండలంలోని నిర్మాణ దశలో ఉన్న రోళ్ళవాగు ప్రాజెక్టు నిర్మాణానికి 153 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపినట్లు కరీంనగర్ పట్టభద్రులు మాజీ ఎమ్మెల్సీ టీ జీవన్ రెడ్డి పేర్కొన్నారు. సారంగాపూర్ మండల కేంద్రంలో విలేకరులతో సమావేశం ఏర్పాటు చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి లు రోళ్ళవాగు చెరువుతో 150 కోట్ల రివైజ్డ్ ఎస్టిమేషన్ జీవో ఆర్ టి 71 ఏప్రిల్ 10న మంజూరు వచ్చిందన్నారు. దీంతో రివైజెస్ట్ మిషన్ మంజూరు తోని రోళ్ళవాళ్ళ ప్రాజెక్టు నిర్మాణం పూర్తిగా 1 టిఎంసి నీటిని నిలువ చేసుకునే విధంగా ప్రాజెక్టు నిర్మాణా న్ని పూర్తి చేసుకొనే అవకాశం వచ్చిందన్నారు. అటవి శాఖకు చెందిన భూముల కేటాయింపు చేయడం కూడా ఇందులో ఒక భాగం అని ప్రభుత్వం నుండి అటవీశాఖ అనుమతి పొందడం ఒక పెద్ద ప్రాసెస్ అన్నారు. గతంలో మనం .25 నీటిని నీలువ చేసుకోవడం జరిగిందో, ఆ.25 నీటిని నిల్వ చేసుకోవడానికి అటవీశాఖ అనుమతులు అవసరం లేదు. ఖరీఫ్ పంట ఏ రకమైనటువంటి ఇబ్బందులు లేకుండా పూర్తిస్థాయిలో ఆయకట్టు సాగు చేయబడాలి అంటే తక్షణమే స్లూయిజ్ గెట్ అ మర్చాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సారంగాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు రామచంద్ర రెడ్డి, బీర్పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుభాష్ యాదవ్, మాజీ ఎంపీపీ రమేష్ , కొల్వాయి సింగల్ విండో చైర్మన్ నవీన్ రావు , మాజీ సర్పంచ్ జితేందర్ యాదవ్ ముక్క శంకర్ ,కాంగ్రెస్ నాయకులు మల్లారెడ్డి , మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు హరీష్,యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి చేకుట శేఖర్ యాదవ్, అభిలాష్ ,లక్ష్మణ్ రెడ్డి నాయకులు పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామిని దర్శించుకున్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు

**సూర్య కోరుట్ల టౌన్**



కోరుట్ల పట్టణ అనుబంధ గ్రామం ఏకిన్పూర్ లో నిర్వహిస్తున్న శ్రీ మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఈరోజు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావుతో పాటు కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్,నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి,లక్ష్మన్,మురళి,శంకర్ రెడ్డి,వెంకట్,భాస్కర్,విడిసి సభ్యులు,ఆయా కుల సంఘాల సభ్యులు,గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

# శ్రీపాదరావు ఆశయ సాధనకు కలిసికట్టుగా పని చేద్దాం

### - దుద్దిల్ల శ్రీపాదరావు వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన మంత్రి శ్రీధర్ బాబు

**సూర్య మంథని**

మంథని మండల మరియు పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వర్గీయ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాద రావు 26వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు.మంథని పట్టణంలోని శ్రీపాద చౌక్ మరియు రావుల చెరువు కట్టలోని శ్రీపాద రావు విగ్రహాలకి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, నియోజకవర్గ ప్రజలఅభిమానాన్ని చూరగొన్న గొప్ప నాయకుడు శ్రీ పాదరావు అని, వారిసేవలు చిరస్మరణీయ మని, మంథని ప్రాంతానికి ఎన్నో విధాలుగా అభివృద్ధి పనులు చేసిన శ్రీపాద రావు ఏప్రిల్



13వ తేదీ 1999న జరిగిన సంఘటన ఈరోజు వరకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు,ఇప్పటికి మర్చిపోలేదనీ ,ఒక కుటుంబ సభ్యుని కోల్పోయిన విధంగా గుర్తు చేసుకుంటూఎవరు మరువలేని సంఘటనని,ఇది మాకు ఒక స్ఫూర్తిదాయకమైన విషయం అని అన్నారు.మా తండ్రి గారి మరణం అనంతరం వారి అడుగుజాడల్లో నడవాలని ఉద్దేశంతో వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని వారి ఆశయ సాధన కోసం పని చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కష్ట సమయంలో మా వేన్నంటి ఉండి, మాకు చేయూతను అందించిన నాయకు లకు,యూత్ కాంగ్రెస్ నాయకులకు అనుబంధ సంఘాల నాయకులకు మంత్రి శ్రీధర్ బాబు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. చిల్లర రాజకీయాలకు మా కుటుంబం ఎప్పుడు దూరంగా ఉంటుందని ప్రజాసేవలో మేము ఎల్లప్పుడూ ముందుకెళ్తాం అని, ప్రజలకు సేవ చేయడానికి మా కుటుంబం ఉందని వారన్నా రు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మండల,పట్టణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

## మాజీ స్పీకర్ శ్రీపాదరావు సేవలు మరువలేనివి

### -మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**సూర్య, సెంటినరీ కాలనీ**



మాజీ స్పీకర్ శ్రీపాదరావు సేవలు మరువలేనివని తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. కమాన్ పూర్ మండల కేంద్రంలో మాజీ శాసన సభ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాదరావు వర్ధంతి సందర్భంగా శ్రీపాదరావు విగ్రహానికి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పూల మాలలు వేసి నివాళులర్పించారు. రామగిరి మండలం సెంటినరీ కాలనీ లోని శ్రీపాద భవన్ లో సెంటినరీ కాలనీ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ (మాజీ సర్పంచ్) కాటం సత్యం ఆధ్వర్యంలో శ్రీపాద రావు 26వ వర్ధంతిని పురస్కరించుకొని చిత్ర పటానికి పూలమాలతో ఘనంగా నివాళులు అర్పించి నిరు పేదలకు పండ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల అధ్యక్షుడు రొడ్డ బాపు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తోట చంద్రయ్య, మంథని నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు బర్ల శ్రీనివాస్, తాజా మాజీ ఎంపీపీ ఆరేల్లి దేవక్క కొమురయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లపల్లి స్వామి గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపిటిసి ముస్త్యాల శ్రీనివాస్, ఐఎన్టీయూసీ నాయకులు కోట రవీందర్ రెడ్డి, రామగిరి మండలం యూత్ అధ్యక్షులు ఏం.అవినాష్, కుందారపు కొమురన్న , ప్రవీణ్ నాయక్, చక్రి, నవీన్, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి జంగపల్లి రవి, ఎండి.ఆసిన్, సీనియర్ నాయకులు తాటి సతీష్, పంజా రాకేష్, మహిళ నాయకురాలు ఉమాదేవి, రజిత,సరిత పాల్గొన్నారు.

## వేసవిలో ప్రజల దాహాన్ని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు అభినందనయం

### -దుద్దిళ్ల శ్రీనుబాబు

**సూర్య, సెంటినరీ కాలనీ**



వేసవిలో ప్రజల దాహాన్ని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు అభినందనీయమని శ్రీ పాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీను బాబు అన్నా రు. రామగిరి మండల కేంద్రంలో తెలంగాణ చౌరస్తాలో స్వర్గీయ శ్రీపాదరావు జ్ఞాపకార్థంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకు లు పర్సేవేన సమ్మయ్య ,మాజీ ఎంపీపీ కొరకొప్పుల నీరజ - తులసి రాం గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శ్రీ పాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీను బాబు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. వేసవిలో దాహం తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని, ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముందుకు వచ్చిన నిర్వాహకులను అభినంది ంచారు,చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని అన్నారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపిటిసి ముస్త్యాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. అదే విధంగా సెంటినరీ కాలనీ లోని శ్రీపాద భవన్ లో నియోజకవర్గ మాజీ యూత్ అధ్యక్షులు బర్ల శ్రీనివాస్, రామగిరి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏం.అవినాష్, గారి ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాదరావు 26వ వర్ధంతి సందర్భంగా అరటి పండ్లు, మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, ముత్తారం మండలం మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం, జిల్లా ఉపాధ్యక్షుడు తోట చంద్రయ్య , టౌన్ అధ్యక్షుడు కాటం సత్యం, ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్,మాజీ ఎంపీటీసీ తీగల సమ్మయ్య, మాజీ సర్పంచ్ కేక్కర్ల శ్రీనివాస్ ,రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు మరియు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## రాజ్యాంగ సంరక్షణ నే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

### - కోనరావుపేట మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా

**సూర్య కోనరావుపేట**

రాజ్యాంగ సంరక్షణ నే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని కోనరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా అన్నారు. జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్య క్రమంలో భాగంగా మండలంలోని పల్లిమక్త, నాగారం,మర్తనపేట గ్రామాల్లో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ..కులాలు మతాల మధ్య చిచ్చు పెట్టి పబ్బం గడుపుకోవడమే బీజేపీ ధ్యేయమన్నారు.బీజేపీ కుట్రలను ఎండగట్ట డానికి రాహుల్ గాంధీ పిలుపు మేరకు గ్రామ గ్రామాన పాదయాత్రలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.రాజ్యాంగాన్ని మార్చాలన్న కుట్రలను రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర తో విఫలం చేసాడని పేర్కొన్నారు. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు పాదయాత్ర నిర్వహించి బీజేపీ కుట్రలను ప్రజలకు వివరించారు. ఆ యాత్రతో బీజేపీ 200సీట్లకే పరిమితం అయ్యిందన్నారు. కాంగ్రెస్ పార్టీ పోరాటాలతోనే నాడు దేశానికి స్వాతంత్రం వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ గడ్డం నర్సయ్య,కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కేతిరెడ్డి జగన్ మోహన్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, వైస్ ఛైర్మెన్ ప్రభాకర్, డైరెక్టర్ లు నాగభూషణం, ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,వెంకన్న, నాయకులు నాలుక సత్యం గొట్టే రుక్మిణి కర్రోళ్ల భాస్కర్ గ్రామ అధ్యక్షులు మ్యాకల స్వామి చిద్రవేణి ప్రభాకర్, అతికం శ్రీనివాస్, దేవరాజు సంజీవ్ శ్రీనివాస్,సదానందం, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసానికి గడువు పొడిగించాలి

### -బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు గజ్జెల ప్రశాంత్

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి తెలంగాణ యువత కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా ప్రవేశ పెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం గడువు ఏప్రిల్ 14 రేపటితో ముగుస్తున్నందున మరొక్క పది రోజుల గడువు పెంచాలని గర్జన పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఎస్పీ అధ్యక్షుడు గజ్జెల ప్రశాంత్ ప్రభుత్వాన్ని కోరారు. పథకం అప్లై చేయాలంటే కులం,ఆదాయం ధృవీకరణ పత్రాలు తప్పని సరి అయినందున గత వారం రోజుల నుంచి మీసేవ సర్వర్ లు మొరాయించడం, ఓబిఎంఎంఎస్ సర్వర్ డౌన్ కావడం మళ్ళీ కొన్ని రోజులు ప్రభుత్వ సెలవులు రావడం మూలంగా సర్టిఫికెట్స్ లబ్దిదారులకు అందడం లేదు. కావున వారు అప్లై చేసుకోలేక పోతున్నారు అని వాపోయారు. లబ్ధిదారులకు న్యాయం జరగాలంటే మరో 10 రోజుల పాటు గడువు పొడిగించినట్లయితే పూర్తి స్థాయిలో పతాకాలు అందరికి అందే అవకాశం ఉంది. కావున ప్రభుత్వం పెద్ద మనసుతో ఆలోచించి. గడువు పొడిగించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుంటుకు నరేందర్, దోమకొండ అభిషేక్, లింగంపల్లి క్రాంతి, నితీష్ తదితరులు పాల్గొన్నారు.

## మతిస్థిమితం లేక తప్పిపోయిన వ్యక్తి ఎముకల గూడు లభ్యం

**సూర్య ధర్మారం**

ధర్మారం మండలం తండా కె గ్రామానికి చెందిన లావుద్య శ్రీను నాయక్ , 68 సం అను వ్యక్తికి గత సంవత్సరం క్రితం మతిస్థిమితం లేకుండా ఉండ డం వల్ల అతను ఐ కె పి సెంటర్ వద్దకు వెళ్తున్న అని ఇంట్లో చెప్పి ఎటో వెళ్ళిపోయాడు. అతని గురించి కుటుంబ సభ్యులు వెతుకగా ఆచూకీ దొరక లేదు అతని కొడుకు అయిన లావుద్య తిరుపతి ధర్మారం పోలీసులకు ఫిర్యాదు చేశారు అప్పుడు ధర్మారం పోలీసులు కేసు నమోదు చేశారు. అదే క్రమంలో ఆదివారం ఉదయం 7 గంటల ప్రాంతంలో తిరుపతి నాయక్ కి కటీకెనపల్లి గ్రామ శివారులోని ఊర చెరువులో ఒక ఎముకల గూడు ఉంది ని పోలీసులకు సమాచారం తెలువగా అట్టి సమాచారాన్ని సీను నాయక్ కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా , వెంటనే అత ని కొడుకు తిరుపతి అతని కుటుంబ సభ్యులతో వెళ్లి చూడగా అట్టి ఎముకల గూడు పైన ఉన్న బట్టల ద్వారా అది తన తండ్రి శ్రీను నాయక్ దే అని గుర్తుపట్టి నారు. తిరుపతి నాయక్ ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ధర్మారం ఎస్ ఐ ఎస్ లక్ష్మణ్ తెలిపారు.

# నూతన వధూవరులకు ఆశీర్వాదం

**సూర్య, జమ్మికుంట రూరల్**



జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామ తాజా, మాజీ సర్పంచ్ మూగల పరశురాములు - పద్మ దంపతుల కూతురు ప్రియాంక వివాహం శ్రీకాంత్ తో ఆదివారం మడిపల్లి గ్రామంలో జరగగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం నూతన వధూవరులను నిండు మనసుతో ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్ ఎగ్గేటి సదానందం లను మడిపల్లి యువజన కాంగ్రెస్ గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు ల్యాదల్ల వెంకటేష్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఘనంగా సన్మానించారు. మడిపల్లి గ్రామం జమ్మికుంట మండలంలో మేజర్ గ్రామపంచాయతి అని, మడిపల్లి గ్రామ అభివృద్ధికి కోసం వ్యవసాయ మార్కెట్ కమిటి నుండి నిధులు మంజూరు చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. వారు సానుకూలంగా స్పందించి మడిపల్లి గ్రామ అభివృద్ధితో పాటు మడిపల్లి గ్రామంలో ఏ సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే తమ సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్ ఎగ్గేటి సదానందం, జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి చెన్నవేన రమేష్, మండల ప్రధాన కార్యదర్శి మ్యాకమల్ల అశోక్, కాంగ్రెస్ పార్టీ మడిపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పుల సాంబశివరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు, ఎగ్గేటి కుమారస్వామి, తొర్నె సంతోష్, మాసాడి కిషన్ రావు, వడ్లూరి రాములు, ల్యాదల్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్ పట్టణంలోని శ్వేత హొటల్లో ఆదివారం రోజున కరీంనగర్ నగరంలోని లొయల జూనియర్ కాలేజీ 1993-95 పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో రీయూనియన్ పేరిట ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించుకున్నారు. 30 సంవత్సరాల తర్వాత పూర్వపు విద్యార్థులందరూ ఒకే వేదికపై కలుసుకోవడం చాలా సంతోషదాయకంగా ఉందన్నారు. దేశ విదేశాలలో స్థిరపడ్డ వారు కూడ ఈ వేడుకలకు రావడం ఎంతో ఆనందదాయకమని, పూర్వపు విద్యార్థులు చెప్పారు. వారి పాత జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ ఆత్మీయంగా ఒకరి నొకరు పలకరించుకున్నారు. అదేవిధంగా వీరికి విద్యా బుద్దులు నేర్పిన గురువులను ఆహ్వానించి వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యా సంస్థల చైర్మన్ ఏరువ ఇన్నారెడ్డి మాట్లాడుతూ 30సంవత్సరాల తర్వాత పూర్వపు విద్యార్థులను కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈవేడుక ఒక అపూర్వమైన అనుభూతిని మిగిల్చిందన్నారు. విద్యార్థుల ఫలాలను మేము ప్రత్యక్షంగా ఇప్పుడు చూస్తున్నామని, లయోలా విద్యాసంస్థల ద్వారా వారు వారి కుటుంబాలు అభివృద్ధి చెందిన విధానం ఈవేదిక ధ్వార విద్యార్థులు చెప్పడం సంతోషకరమన్నారు. మేము విద్యను అందించిన పిల్లలు ఎంతో శ్రద్ధగా విద్యను నేర్చుకుని ఉన్నత స్థితిలో ఉండడం మాకు గర్వకారణం అన్నారు. విద్యార్థిని ఉన్నతంగా తీర్చి దిద్దిన లయోల మేనేజ్మెంట్, మరియు నాటి అధ్యాపకులకు, సహకారంతో విద్యార్థులు ఒక లక్ష్యం ఏర్పరుచుకొని, ఎంతో కష్టపడి ఉన్నత స్థితిలో ఉండడం గర్వకారణం అన్నారు. ఈ వేడుకల్లో పూర్వపు విద్యార్థులతో పాటు, అధ్యా పకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

## - సింగల్ విండో అధ్యక్షులు విజయ భాస్కర్ రెడ్డి


**సూర్య, వీణవంక**



రైతుల సంక్షేమానికి సహకార సంఘం కట్టుబడి ఉందని, యాసంగి పంట తరుగు, కోతలు లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తామని సహకార సంఘం అధ్యక్షులు విజయభాస్కర్ రెడ్డి అన్నారు. వీణవంక మండలం గంగారం, ఎలబాక గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ రైతు సంక్షేమానికి కట్టుబడి పని చేస్తోందని, రైతుల సన్నాలకు 500 రూపాయల బోనస్ ఇచ్చామని, ధాన్యం కొనుగోలు చేస్తామని అన్నారు. అందుచేత రైతులు కొనుగోలు సెంటర్ కు తమ వడ్లను తీసుకువచ్చి అమ్ముకోవాలని వారు అన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు త్రాగునీరు వంటి సౌకర్యాలను కల్పించాలని, అకాల వర్షాల వల్ల ధాన్యం తడవకుండా తార్పాలీన్ కవర్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. కొను గోళ్లలో కట్టింగ్, కోతలు లేకుండా చూడాలని అన్నారు. 48 గంటల్లోగా రైతులకు ధాన్యం సొమ్ము వచ్చేలా వెంటనే ఆన్ లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మార్కెట్ డైరెక్టర్ సతీష్ గౌడ్, వైస్ చైర్మన్ గాజుల మేరీ శ్యామ్ సన్, డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, గెల్లు మల్లయ్య యాదవ్, మాజీ ఉప సర్పంచ్ దేవయ్య, మాజీ ఎంపిటిసి కాసం వీరారెడ్డి, నరహరి, తిరుపతి రెడ్డి, సీఈవో ప్రకాష్ రెడ్డి, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## కేశవపట్నంలో బిసి ఆజాది దీక్ష


**సూర్య, హుజురాబాద్/శంకరపట్నం**



దేశవ్యాప్త కుల గణన చేపట్టాలని, తెలంగాణ బిసి బిల్లును తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చాలని కోరుతూ బిసి ఆజాది ఫెడరేషన్ ఆధ్వర్యంలో నాయకులు ఆదివారం శంకరపట్నం మండల కేంద్రంలో సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిసి లకు జరుగుతున్న అన్యాయాన్ని తగ్గించడం కోసం బిసి కుల గణన దేశవ్యాప్తంగా చేపట్టాలని అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ టు కాంగ్రెస్ పార్టీ అన్ని హామీలు అమలు చేయాలని కోరారు. ఈ దీక్షలో బిసి ఆజాది ఫెడరేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి బొంగోని అభిలాష్ గౌడ్, రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు కుడికల భాస్కర్, జిల్లా కన్వీనర్ చిలుకమరి శ్రీనివాస్, జినుకల లక్ష్మన్ రావు, గజవెల్లి మనోహర్, మాజీ జడ్పీటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోపాగోని బస్వయ్య గౌడ్, ఉప్పుగల్ల మల్లారెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యులు రహీం, సీనియర్ పాత్రికేయులు కొరివి వెంకట స్వామిలు సంఘీభావం ప్రకటించారు. దీక్షలో మండల రజక సంఘం అధ్యక్షులు తాడిచర్ల తిరుపతి, వడ్డెర సంఘం రాజు కుమార్, గట్టు తిరుపతి గౌడ్, విశ్వ బ్రాహ్మణ సంఘం నాయకులు రవీంద్ర చారి, సతీష్, సంపత్, రవి, మాజీ సర్పంచ్ భద్రయ్య, శంకర్, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు సుదీర్, బిసి ఆజాది ఫెడరేషన్ నాయకులు సనత్ జయసూర్య, బొంగోని శ్రావణ్, గొడిశాల ప్రవీణ్, కదిరె కొమురయ్య, శంకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ స్పీకర్ శ్రీపాదరావు వర్ధంతి వేడుకలు

**సూర్య యైటింక్లైన్ కాలనీ**



దుద్ధిల్ల శ్రీపాదరావు సేవలు చిరస్మరణీయం అదివారం రోజు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ స్పీకర్ స్వర్గీయ శ్రీ దుద్ధిల్ల శ్రీపాదరావు 26వ వర్ధంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుండేటి రాజేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శ్రీపాద రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మారెల్లి రాజిరేడీ శేఖర్ నాయక్ సాగంటి శంకర్ దామోదర్ రావ్ దుర్గాప్రసాద్ మలికార్జున్ అక్రమ్ మాట్లాడుతూ శ్రీపాద రావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభకు స్పీకర్ గా అందరి మన్ననలు పొందడమే కాకుండా మారుమూల మంథని నియోజక వర్గంతో పాటు రాష్ట్రం నలుమూలల అభివృద్ధికి కృషి చేసిన గొప్ప వ్యక్తి శ్రీపాద రావు అని కొనియాడారు. నిరాడంబరతకు నిజాయితీకి నిలువుటద్దం శ్రీపాద రావు అని అన్నారు. వారి ఆశయాలను తెలంగాణ ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కొనసాగిస్తున్నారని కాంగ్రెస్ కార్యకర్తలుగా వారి అడుగుజాడలలో నడుస్తామని పేర్కొన్నారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని మంథని ఎమ్మెల్యేగా మూడుసార్లు గెలిచిన శ్రీపాదరావు స్పీకర్‌గా పని చేశారన్నారు. కాటారం మండలం ధన్వాడ గ్రామానికి చెందిన శ్రీపాదరావు సర్పంచ్‌గా, సమితి ఉపాధ్యక్షుడిగా ఎల్ఎంబీ బ్యాంకు చైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. 1983 నుంచి వరుసగా మూడుసార్లు మంథని ఎమ్మెల్యేగా గెలిచారు. 1999 ఏప్రిల్ 13న మహదేవపూర్ మండలం అన్నారం సమీపంలో అప్పటి పీపుల్స్ వార్ నక్సలైట్లు హత్య చేశారు. సర్పంచ్ స్థాయి నుండి అంచెలంచెలుగా ఎదిగి, శాసనసభ్యుడిగా, శాసన సభాదిపతిగా పదవి చేపట్టి పదవికే వన్నె తెచ్చారని అన్నారు. రాష్ట్రానికి ఎనలేని సేవ చేశారని గుర్తు చేశారు. రాష్ట్ర రాజకీయాల్లో అజాత శత్రవుగా పేరుగాంచారన్నారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఆయకట్టు తన నియోజకవర్గ చివరి గ్రామాలకు సాగు నీరు అందండం లేదన్న ఫిర్యాదుతో ఆయన కొన్ని గంటల పాటు బస్సు ప్రయాణం చేసి జగిత్యాలకు శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ కార్యానికి వచ్చి ప్రాజెక్టు అధికారుల తో సాగునీటి విడుదలకు ఒత్తిడి తెచ్చిన సందర్భాలు అనేకం. అజాత శత్రువుగా మన్ననలందుకున్న మహనీయుడు శ్రీపాద రావు ప్రజల కోసం ప్రాణ త్యాగం చేశారని అన్నారు కార్యక్రమంలో మార్కా రాజు, దేవానపల్లి చక్రపాణి, కిసాన్ నాయక్, అనుము రాములు, కేశవులు, యాదగిరి తిరుపతి, మెరుగు హరిహరన్, మహేష్, ఆకులా రాజిరేడీ, దశరధం సరయ్యనాయక్, అవినాష్, ఓడల, కుమార్, రాకేష్, అజయ్, కందే రావి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహాలను శుద్ధి చేసిన బీజేపీ నాయకులు

**సూర్య కోరుట్ల ప్రతినిధి**



భారతీయ జనతా పార్టీ ఇందురు పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురి అధేశనుసారం జిల్లా అధ్యక్షులు డా. యాదగిరి బాబు సూచనమేరకు కోరుట్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ జయంతి వారోత్సవాల సందర్భంగా ఈ రోజు పట్టణంలోని భరతమాత ముద్దుబిడ్డ, భారతరత్న డా. అంబేద్కర్ విగ్రహాలను శుద్ధి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్, పట్టణ ఉత్సవాల కన్వీనర్ సుధవేణి మహేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఇట్యాల నవీన్, పట్టణ ఉపాధ్యక్షులు ఎర్ర రాజేందర్, సాడిగే మహేష్, బూత్ అధ్యక్షులు సంపతి మల్లేశం, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజన్న సేవలో హైకోర్టు జస్టిస్ తుకరాంజీ

**సూర్య, వేములవాడ**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని ఆదివారం తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జస్టిస్ ఎన్ తుకరాంజీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు జస్టిస్ ఏ హరిహర నంద శర్మ, రాజస్థాన్ రాష్ట్ర హైకోర్టు జస్టిస్ ఎం లక్ష్మణ్‌లతో కలిసి దర్శించుకోవడానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసినజస్టిస్‌లకు సిరిసిల్ల జిల్లా జూనియర్ సివిల్ జడ్జి ప్రవీణ్, వేములవాడ జూనియర్ సివిల్ జడ్జి జ్యోతి కిరణ్మయి, ఆలయ ఈఓ కె వినోద్ స్థానిక తహాశీల్దార్ కె విజయ ప్రకాష్ రావులు పూల మొక్కలు అందజేసి, సాదరంగా ఆహ్వానించారు అనంతరం జిల్లా పోలీసు 'గార్డ్ ఆఫ్ హానర్'తో సత్కరించారు. సోమవారం ఉదయం జస్టిస్‌లు స్వామి వారిని దర్శించుకొనున్నారు. వారి వెంట ప్రోటోకాల్ ఏఈఓ జి అశోక్ కుమార్, ప్రోటోకాల్ పర్యవేక్షకులు శ్రీకాంత్ చార్యులు, ఆలయ సిబ్బంది, కోర్టు సిబ్బంది ఉన్నారు.

## ఘనంగా శ్రీపాదరావు వర్ధంతి వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



మాజీ స్పీకర్, స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాదరావు వర్ధంతి వేడుకలు ఆదివారం హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం శ్రీపాదరావు చేసిన సేవలను పలువురు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొల్లూరి కిరణ్ కుమార్, పట్టణ అధ్యక్షులు మేకల తిరుపతి, పుల్ల రాధ, కొలిపాక శంకర్, నరెడ్ల వినోద్ రెడ్డి, మిడిదొడ్డి రాజు, ఎండి. ఇమ్రాన్, ఎండి. అఫ్సర్, గోపాల్ రావు, కుమార స్వామి, ఉప్పు శ్రీనివాస్, ఉమాపతి రావు, కడారి తిరుమల, ఎర్ర కుమార్, గడ్డం రాఘవేంద్ర, గంటా కిరణ్ రెడ్డి, నర్సింగ్, మేకల రాజు కుమార్, మంద సాయి, ఉడుత ప్రణయ్, ఎండి. రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## లారీ అసోసియేషన్ అధ్యక్షులుగా రాజయ్య

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ లారీ అసోసియేషన్ అధ్యక్షులుగా కె. రాజయ్య ఎన్నికైనట్లు ఎలక్షన్ కమిటి సుద్దాల హరిశంకర్, సజ్జు, బషీర్లు తెలిపారు. ఉపాధ్యక్షులుగా ఎండి. అహ్మద్, కార్యదర్శిగా ఎండి. మాజీద్, సహాయ కార్యదర్శిగా సయ్యద్ మునిర్, కోశాధికారిగా జనార్ధన్ రెడ్డిలు గెలుపొందినట్లు వారు తెలిపారు.

## గరుడ వాహనంపై సీత రాముడు

**- భక్తులతో కిటకిటలాడిన రామాలయం**

**సూర్య, గంభీరావుపేట**

మండల కేంద్రంలోని శ్రీ సీతారామ స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగు తున్నాయి. భక్తులతో రామాలయం కిటకిటలాడింది. బ్రహ్మోత్సవాల్లో భాగంగా వేద పండితుల మంత్రో చ్ఛరణ నడుమ ఆదివారం హెూమం బలిహరణం నిర్వహించారు. శ్రీ సీతారామ స్వామి వారు గరుడ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. గరుడ వాహనంపై పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. వేలాది మంది భక్తులు స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించు కున్నారు. ఒగ్గు కళాకారుల నృత్యా లు అలరించాయి.

# కల్వచర్లలో వైభవంగా పోచమ్మ కొలుపు వేడుక

**- ఐదు రోజుల పోచమ్మ విగ్రహాల ప్రతిష్ట పోచమ్మ కొలుపు ముగింపు**

**- పాడి పంటలు, పశుపక్షులతో గ్రామ ప్రజలందరూ సంతోషంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్న శ్రీనుబాబు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం కలవచర్ల గ్రామంలో గ్రామ దేవత పోచమ్మ పోతరాజు రాతి విగ్రహాల ప్రతిష్ట, పోచమ్మ కొలుపు వేడుకను అంగరంగ వైభవంగా ఐదు రోజుల పాటు వేడుకగా ఘనంగా నిర్వహి ంచారు. బుధవారం సాయంత్రం విగ్రహా లను గ్రామంలో ఊరేగింపుగా మంగళ హారతులతో స్వాగతం పలుకుతూ, పంచామృ తాలు, పాలు, నీళ్లతో అభిషేకాలు చేశారు. గురువారం గుడి వద్ద పంచామృతాలతో అభిషేకాలు హెూమం నిర్వహించారు. శుక్రవారం వేదపండితులతో అమ్మవార్ల ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శనివారం ఆరు బ్యాచులుగా పంబాల పూజారి, చాకలి, కుమ్మరుల బృందం డబ్బులతో ఇంటింటికి తిరిగి చల్ల, అంబలి పసుపు, కుంకుమలతో పాటు దేవునికి నైవేద్యం కోసం బియ్యం, పప్పు, నూనెలను సేకరించి గ్రామంలోని భూలక్ష్మి, శ్రీ లక్ష్మీ లకు అర్పించారు. శనివారం సాయంత్రం విశ్వబ్రాహ్మణులు చే



తయారు చేయించి అలంకరించిన గ్రామ దేవతల ప్రతిమలను చేయించి పున: ప్రతిష్ట చేసి ముగ్గుల పట్నం వేసి గొర్రె పిల్లను బలి ఇచ్చి రక్తసర్వుతో కూడిన చాటతో, అమ్మవారికి కల్లుకలితో కూడిన ఘటంకుండతో పొలిమేర కట్టడిచేసి పొలిమేర చుట్టూ తిరిగి, పంట పొలాలు, ఇండ్ల చుట్టూ సర్వే జల్లారు. గ్రామంలోని 11 పోచమ్మలు గ్రామ చావడి వద్ద ఉన్న భూలక్ష్మి, శ్రీలక్ష్మి, పోచమ్మవాడ లోని పెద్ద పోచమ్మ, నల్ల పోచమ్మ, పాతవాడలోని మారెమ్మ గొల్లపల్లి లోని ముత్యాల పోచమ్మ సబ్ స్టేషన్ దగ్గర బంగారు పోచమ్మ మదనపుపోచమ్మ, మహంకాళమ్మ దేవతలకు ప్రత్యేక పూజలు జరిపారు. ఆదివారం పంబల పూజారి గావు పిల్ల పట్టిన వేడుక గ్రామ ప్రజలు భక్తితో తిలకించి సంబరంగా మొక్కుకున్నారు. తదుపరి దేవునికి వాడిన నైవేద్య బోనం, ఘటం కుండతో గ్రామ దేవతలను సాగనంపు వేడుకతో దైతను పొలిమేరలో పెట్టి పూజలు చేసి కార్యక్రమం ముగించి అమ్మవారికి బోనాలు సమర్పించి, టెంకాయలు కొట్టి, కోడి, మేకలు బలి ఇచ్చారు. ఈ వేడుక ఖర్చును గ్రామంలోని అందరు కులస్తులు, కుల సంఘ పెద్ద మనుషుల ఆధ్వర్యంలో భాగస్వామ్యం అయ్యారు. ఈ కార్యక్రమానికి మంథని శాసనసభ్యులు ఐటీ మంత్రి సోదరులు దుద్దిళ్ల శ్రీనుబాబు, మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట్ల తిరుపతి యాదవ్, రామగిరి మండల కాంగ్రెస్ నాయకులు వచ్చి పోచమ్మ దేవతను దర్శించుకుని గ్రామంలోని పశుపక్షాలతో ప్రజలందరూ క్షేమంగా ఉండాలని వేడుకుని, సంబరంగా వేడుకలు ముగించుకున్న గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలియపరిచారు.



## ఘనంగా పూర్వ విద్యారుల సమ్మేళనం

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని కేఆర్ఎం పాఠశాలలో 2009వ సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం హుజురాబాద్ పట్టణ శివారులోని బాల గార్డెన్లో జరిగింది. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పించిన గురువులను ఘనంగా సత్కరించారు అనంతరం తాము చదువుకున్న సమయంలో జరిగిన సంఘటనలు నెమరు వేసుకొని తమ స్నేహితులను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ ఆదర్శన్ రెడ్డి,ఉపాధ్యాయులు కరీం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



## భారత రాజ్యాంగాన్ని పాఠ్యాంశాల్లో చేర్పించాలి

**- అంబేద్కర్ అన్ని వర్గాలకు హక్కులు కల్పించిన రాజ్యాంగ నిర్మాత**

**- కమాన్ పూర్ లో అంబేద్కర్ దీక్ష - దివాస్ కార్యక్రమం**

**సూర్య, సెంటినరీ కాలనీ**



భారత రాజ్యాంగాన్ని విద్యార్థి దశలోనే అవగాహన కల్పించేలా పాఠ్యాంశాల్లో రాజ్యాంగాన్ని పొందుపర్చాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. అంబేద్కర్ దీక్షా - దివాస్ కార్యక్రమంలో భాగంగా కమాన్ పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద బీఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారత రాజ్యాంగంలో అన్ని వర్గాల ప్రజలకు హక్కులు కల్పించిన ఘనత భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కే దక్కుతుందన్నారు. అలాంటి మహెూన్నత వ్యక్తిని రెండు సార్లు ఓటమి చేసేందుకు ప్రయత్నించిన ఓ పార్టీ మళ్ళీ అంబేద్కర్ వాదాన్ని ఎట్టుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అంబేద్కర్ కు క్షమాపణ చెప్పి ఆ కార్యక్రమాన్ని ప్రారంభించాలన్నారు. రాజకీయ స్వార్థం కోసం పగటి వేషాలు వేసిన బడుగు బలహీన వర్గాల ప్రజలు అన్ని గమనిస్తున్నారని.. రాబోయే కాలంలో తగిన గుణపాఠం చెప్పేందుకు సంసిద్ధంగా ఉన్నారన్నారు. అంబేద్కర్ అన్ని వర్గాలకు చెందిన వాడని.. కొందరు కొందరి వాడిగా ప్రచారం చేయడం సరైంది కాదన్నారు. మంథని నియోజకవర్గంలో బడుగు బలహీన వర్గాలకు చెందిన మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేయడమే కాకుండా వారి చరిత్రను ఆయా వర్గాలకు తెలియజేసే విధంగా కృషి చేయడమే కాకుండా.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల హక్కులు, అభివృద్ధి, అభ్యున్నతి కోసం పాటు పడుతున్న మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ తాటికొండ శంకర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ ను దొంగిలించిన ఇద్దరు అరెస్ట్

**సూర్య మంథని**



మంథని మండలం పుట్టపాక గ్రామంలోని మిట్ట రాజశేఖర్ కు చెందిన జాన్ డీర్ ట్రాక్టర్ ను దొంగిలించిన ఇద్దరినీ అరెస్టు చేసినట్లు మంథని పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.రాజు గౌడ్ తెలిపారు. రాజశేఖర్ రోటోవేటర్ తో ఉన్న ట్రాక్టర్ ను తన పొలం పక్కన షెడ్డులో ఉంచగా జనవరి 24వ తేదీ దొంగలించబడినట్లు పోలీసులకు ఫిర్యాదుచేశాడు. కేసు దర్యాప్తులో భాగంగా పోలీసులు క్లూస్ టీం లతో కేసును చేదించి ఈనెల 12వ తేదీన అదే గ్రామానికి చెందిన ముప్పిడి రమేష్ మరియు గంగాపురి కి చెందిన దాకమూరి ప్రసాద్ లను విచారించగా, ముప్పిడి రమేష్ ఏ రవి ఆర్థిక ఇబ్బందుల తో ఏదైనా ట్రాక్టర్ ను దొంగతనం చేయాలని ఆలోచించుకొని ఈ విషయాన్ని ట్రాక్టర్ మెకానిక్ గా పనిచేస్తున్న ప్రసాదును సంప్రదించి నేను ఎక్కడైనా ట్రాక్టర్ ను దొంగతనం చేసి తీసుకు వస్తానని, దానిని అమ్మి పెడితే నీకు కూడా కొన్ని డబ్బులు ఇస్తానని చెప్పగా దానికి ఆశపడి ప్రసాద్ సరే అనగా తేదీ 22-01-2025 రోజున ముప్పిడి రమేష్ ఏ రవి ట్రాక్టర్ ను దొంగిలించాడని, దొంగిలించిన ట్రాక్టర్ ను ఎక్కడైనా అమ్ముదామని ప్రయత్నించగా పోలీసు వారు పట్టుకున్నారని ముప్పిడి రమేష్ ఏ రవి మరియు దాకమూరి ప్రసాద్ లు వారు చేసిన ట్రాక్టర్ దొంగతనం నేరంను ఒప్పుకొనగా వారి వద్ద నుండి ట్రాక్టర్,రెండు ట్రైర్లను , రోటివేటర్ ను, ట్రాక్టర్ యొక్క టాప్ ను స్వాధీనపరచుకొని ముప్పిడి రమేష్ ఏ రవిని మరియు దాకమూరి ప్రసాద్ ను అరెస్టు చేసినట్లు మంథని పోలీసులు వెల్లడించారు.

## సింగరేణి అధికారులు వర్సెస్ కోల్ బెల్ట్ డాక్టర్ల క్రికెట్ పోటీ

**సూర్య, సెంటినరీ కాలనీ**

నిత్యం విధులతో బిజీగా బిజీగా గడిపే డాక్టర్లు, సింగరేణి అధికారులు ఆటవిడుపుగా క్రికెట్ మ్యాచ్ ఆడి ఉల్లాసంగా గడిపి సేద తీరారు. వివరాల్లోకి వెళితే .. గోదావరిఖనికి చెందిన డాక్టర్స్, రామగుండం రీజియన్ కు చెందిన సింగరేణి అధికారులతో స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్ జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలోని మోక్షగుండం విశ్వేశ్వరయ్య క్రీడా మైదానంలో ఆదివారం జరగగా సింగరేణి జట్టు 11 పరుగుల తేడాతో డాక్టర్స్ జట్టుపై విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన సింగరేణి జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 191 పరుగులు చేశారు. ప్రకాష్ 15 ఫోర్లు, 2 సిక్సర్లతో 90 పరుగులు, అజయ్ 40 పరుగులు చేశారు. అనంతరం డాక్టర్స్ జట్టు 6 వికెట్లకు 180 పరుగులు చేసి 11 పరుగుల తేడాతో ఓడిపోయింది. రవి 52, ఎల్ శ్రీకాంత్ 47 పరుగులు చేయగా సింగరేణి బౌలర్లలో వంశీ, సురేష్ చెరో రెండు వికెట్లు తీశారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా ప్రకాష్ ఎంపికయ్యారు. మ్యాచ్ లో డాక్టర్ అసోసియేషన్ సభ్యులు దుర్గాప్రసాద్, సత్యంబాబు, శ్రీనివాస్ రెడ్డి, విజేందర్రెడ్డి, సింగరేణి అధికారులు ఆసీఫ్, డివైపిఎం వంశీ, డాక్టర్ అజయ్, కళాశాల పిడి పింగళి కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ షాక్ తో మూడు గేదెలు మృతి

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం పెద్దంపేట గ్రామంలో విద్యుత్ షాక్ తో శనివారం సాయంత్రం మూడు గేదెలు మృతి చెందాయి. పెద్దంపేట గ్రామానికి చెందిన రామగిరి నరసయ్య గ్రామ పంచాయతీ సిబ్బంది గా విధులు నిర్వహిస్తున్నారు. ఇతని గేదెలు రోజువారీ లాగే గ్రామ పరిసరాల్లో మేతకు వెళ్లాయి. 11 కెవి లైన్ పోలు వైరుకు విద్యుత్ సరఫరా అయి మూడు గేదెలు అక్కడికక్కడే మృతి చెందాయి. దాదాపు ఒక్కొక్క గేదె ధర సుమారు 60 వేల రూపాయలు మూడు గేదెలకు లక్ష 80 వేల రూపాయలు ఉంటుందని మూడు గేదెలు మృతి చెందడంతో బాధితులు నరసయ్య ఆందోళన చెందుతున్నారు. తక్షణమే విద్యుత్ అధికారులు అంచనా వేసి బాధితుడి ని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని మాజీ సర్పంచ్ చింతపట్ల నాగరాజు కోరారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం.

**సూర్య పాలకుర్తి.**

మండలంలోని కన్నాల ప్రభుత్వ పాఠశాలలో 2013- 14 కు చెందిన 10వ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం పాఠశాల ఆవరణలో జరిగింది. రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో ఉన్న పూర్వ విద్యార్థులంతా ఈ సమ్మేళనానికి హాజరయ్యారు. అప్పటి ప్రధాన ఉపాధ్యాయులు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరుకాగా జిల్లా సైన్స్ అధికారి రఘునందన్ ముఖ్యఅతిథి హాజరయ్యా.

## బాధిత కుటుంబానికి లక్ష రూపాయల ప్రమాద బీమా చెక్కు పంపిణీ.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వశ్రీరాంపూర్ సింగిల్ విండో సొసైటీ ద్వారా గత ఏడాది క్రితం గంగారం గ్రామ పరిధిలోని ఊషన్నపల్లికి చెందిన పెండ్లి సంపత్ రెడ్డి అనే రైతు పంట రుణం తీసుకోగా



ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి మృతి చెందారు. సింగల్ విండో సొసైటీ ద్వారా పంట రుణం తీసుకున్న కారణంగా వక్తిగత ప్రమాద బీమా ద్వారా రూ లక్ష రూపాయల చెక్కును ఆయన భార్య అనసూర్య కు స్థానిక నాయకులతో కలిసి ఆదివారం పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి, మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ కామిడీ సంధ్య వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సదయ్య, సీఈఓ కొల్లేటి శ్రీనివాస్, సింగిల్ విండో డైరెక్టర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాష్టి కుల రాష్ట్ర అధ్యక్షునికి సారయ్య గౌడ్ సన్మానం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన దంతనపల్లి చిన్నస్వామి తెలంగాణ రాష్ట్ర మాష్టి- 45 ఎస్సీ కుల అధ్యక్షులు గా ఎన్నికైన సందర్భంగా కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ చిన్న స్వామిని శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా సారయ్య గౌడ్ మాట్లాడుతూ మాస్టి సంఘానికి దంతనపల్లి చిన్నస్వామి అధ్యక్షులు కావడం ఎంతో అభినందనీయమన్నారు. మాస్టి కుల సంఘం సభ్యులు అన్ని రంగాల్లో ముందుకు పోవాలని, వెనుకబడిన కులాలను మా ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్. సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్ర రెడ్డి,మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి. కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గాజనవేణ సదయ్య, నాయకులు పోచాల సదానందం గౌడ్, రావి సదానందం, దాసరి నరేందర్, ఆరెల్లి రమేష్, మాదాసి సతీష్,నరెడ్ల శంకర్, తదితరులు పాల్గొన్నారు.

